Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

విజయవాడ Vijayawada | సంపుటి:14 Vol.No.14 | సంచిక:31 Issue No.31 | శుక్రవారం Friday | జూన్ 06, 2025 06 June 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



లోపలి పేజీలో

## పామాయిల్ రైతులకు కనీస మద్దతు ధర కల్పించండి

కేంద్ర వాణిజ్యశాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ కు

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినతి



## ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఆలపాటి బాధ్యతలు స్వీకరణ

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ: సి. రాఘవాచారి మీడియా అకాడమి, ఆంధ్ర ప్ర దేశ్, ఛైర్మన్ గా తనను నియమించి నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు ఆలపాటి సురేశ్ కుమా ర్ సభా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. స్థానిక రెవిన్యూ కాలనీలో సి. రాఘవాచారి మీడియా అకాడమి కార్యాలయం లో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడా రు. పాత్రికేయ వృత్తిలో ప్రమాణాలు మెరు గు పరచేందుకు తాను అత్యంత ప్రాధా న్యత యివ్వనున్నట్లు ఆయన వెల్లడిం చారు. మీడియా విస్తృతి, సంక్లిష్టత కార ణంగా యీ నిర్ణయం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. మీడియా అకాడమి ప్రాథమిక విధుల్లో ఇది ఒకటని ఆయన యీ సందర్భంగా గుర్తు చేశారు.

అదేవి ధంగా, "సోషల్ మీడియా" ను దృష్టిలో వుంచుకుని అవస రమైన సందర్భాల్లో నియంత్రణ చేయాల్సిన అవసరం కూడా ఉందన్నారు.



సరియైన సమాచారాన్ని పొందడం లో యిది ఒక భాగమే కనుక మీడియా అకాడమి పరిధిలో లేకపోయినా, యీ విషయం పై దృష్టి సారించాల్సివుంటుంద న్నారు. సి. రాఘవాచారి మీడియా అకాడమి ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆలపాటి సురేశ్ కుమార్ కు కార్యదర్శి శ్రీ డి. సోమ సుందర్, హిందూ రెసిడెంట్ ఎడిటర్సమాచార శాఖ మంత్రి వర్యుల అదనపు పి.ఎస్. డా. అనిత, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణ లత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, విశ్రాంత అడిషనల్ డైరక్టర్ దాసరి శ్రీనివాస్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. మీడియా అకాడ మి సెక్రెటరీ మణిరాం నూతన ఛైర్మన్ కు స్వాగతం పలికారు. ఆలపాటి సురేశ్ కుమార్, సి. రాఘవాచారి మీడియా అకాడ మి

మిగతా 2లో




# అక్షరానికెన్ని అగచాట్లో..!

ఏది సత్యం... ఏది అసత్యం
ఏది నిత్యం... ఏది
అనిత్యం..
ఏది ధర్మం...ఏది అధర్మం...
ఏది శాస్వితం ...ఏది
ఆశాస్వితం...
ఏది లోపం...
ఎందుకింత పాపం..
అక్రిడేషన్ లపై ఇంత
అరాచక మేల
ఎవరి స్వార్థం కోసం ఇంత
కుంచితత్వం
నాయకత్వమంటే నంగనాచి
పనులకా...
సంఘాలుండేది
సన్మానాలు,సిఫార్సుల
కోసమా...
సమస్యకు పరిష్కారం
చూపలేని సంఘాలున్నా
లేకున్నా.. ?
అనర్హులకోసం అర్హులను
బలి చేస్తారా...
అక్రరం రాని వాడి
అహంకారం కోసం ఆ
అక్షరాన్నే బలి చేస్తారా...
కూటమి ప్రభుత్వానికి
కొంగొత్త సమస్యలు
తెచ్చిందెవరు...
భావి ముఖ్యమంత్రి కి ఇంత భంగపాటేల...
పాత్రికేయులకు లేని వక్రభాష్యం నేర్పేదేవరు...
నాయకులరా మీకు నమస్కారములురా
అయ్యా...
మీ నాయకత్వం కోసం ఇంకెన్ని
నయవంచనలు చేస్తారు...
ఏమిటీ అక్రిడేషన్ ల గోల...
ఎందుకింత గందరగోళం..?

(రామమోహన్ రెడ్డి)

"తప్పులెన్నువారు తండోపతండంబులుర్వి జరులకెల్ల నుండుదప్పుత ప్పులెన్నువారు తమ తప్పులెరుగరువిశ్వదాభిరామ వినుర వేమ..!"అని వేమన శతకం లో చెప్పబడిన విదంగా అక్షరమనే ఆయుధం తో ఎన్నో మారెన్నో తప్పులను వెలికి తీసి వాటిని ఒప్పులుగా మార్చి ప్రజలకు మంచి జరుగుటకు ఉద్యమించే అక్షరానికి నేడు ఎన్ని అగచాట్లు వచ్చా యని అనుకుంటేనే ఆవేదనతో రగిలిపోతున్నారు అక్షర సమిధలు. అందరి తప్పులను ఎత్తి చూపే వారే అనేక తప్పుల మీద తప్పు చేస్తూ ఆ తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేయక నిస్సందేహంగా,నిర్మొహమాటంగా,నీతి తక్కువని తెలిసి కూడా నిస్సిగ్గుగా నీచమైన పనులకు ఒడిగడుతుంటే ఓనమాలు రాని వాడు కూడా ఓహో వీరి బ్రతుకులు ఇవే కదా అని ఓ వైపు నుంచి చిందేస్తున్నారు. అసలు వేలాదిమంది పాత్రికేయుల మనోభావాలతో ముడి పడి ఉన్న అక్రిడేసన్ లు అనే అంశంలో ప్రభుత్వాన్ని కూడా ఇరకాటంలో పెట్టే విధంగా ఎందుకు ఈ సంఘాలు పదే పదే పైకి లేఖలు ఒక విదంగా లోన మరో విధంగా ప్రవర్తిస్తూ సమాచార శాఖ పై పాత్రికేయ లోకానికి ఒక విధమైన అపవాదును అంట గట్టే ప్రయత్నం చేస్తున్నాయో అర్థం కానీ పరిస్థితి దాపురించడం ఈ రాష్ట్రంలో ఉన్న పాత్రికేయులు చేసుకున్న పాపమా లేక సంఘాల నాయకులు చెల్లుబాటు తనమా అన్నది అర్థం కావడం లేదు. కేవలం ఒక ప్రెస్ క్లబ్ అంశము ముడిపడి సంఘాల మధ్య ఉన్న వైషమ్యాలను యావత్ పత్రికా ప్రపంచాన్ని నాశనం చేసేలా ప్రవర్తించడం అన్నది సరైన విధానం కాదన్నది మెజార్టీ సభ్యుల అభిప్రాయం.

మిగతా 2లో

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

-చెట్లు పెంచని వారు స్వచ్ఛమైన గాలిని ఆశించడం సమంజసమా?

-ఏపీలో 2029 నాటికి 37 శాతం, 2047కి 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం

-సీడ్ రాఖీతో ఆడబిడ్డలు పర్యావరణానికి దోహద పడాలి

-ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

-అటవీ, పర్యావరణ శాఖ సలహాదారుగా ఆంధ్రా ఫారెస్ట్ మ్యాన్ అంకారావును నియమించిన సీఎం






డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొక్కలు నాటిన ముఖ్యమంత్రి



-ఒక్క రోజులో కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం

-రాజధాని గ్రామం అనంతవరంలో ఏడీసీ పార్కులో

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- 'పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత కావాలి. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. చెట్లను పెంచని వారు స్వచ్ఛమైన గాలిని ఆశించడం సమంజసమా? పర్యావరణాన్ని కాపాడటంలో దేశానికే ఆదర్శంగా ఏపీని తీర్చిదిద్దుతాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తుళ్లూరు మండలం అనంతవరంలో చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడీసీఎల్ పార్కులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొక్కలు నాటారు. సభా వేదిక వద్ద పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కాలుష్య మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు. 2047 నాటికి 50 శాతం పచ్చదనం'ఒక్కరోజే కోటి చెట్లను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్నిస్తోంది.

మిగతా 2లో



## బహుశా ఆయనకు ఉన్నంత అర్హత నాకు లేదేమో!

ప్రపంచ పర్యావరణ దినోత్సవం

అమరావతిలోని అనంతవరంలో కార్యక్రమం

సీఎం చంద్రబాబుతో పాటు హాజరైన పవన్ కల్యాణ్

పర్యావరణ పరిరక్షణే ధ్యేయమని ఉద్ఘాటన

వచ్చే ఏడాదిలోగా కోటి మొక్కలు నాటుతానని ప్రతిజ్ఞ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు అమరావతి ప్రాంతంలోని అనంతవరంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషిగా వచ్చే ఏడాది ఇదే రోజు నాటికి రాష్ట్రంలో కనీసం కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన ప్రకటించారు.

అడవుల్లో కార్చిచ్చులను నివారించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.ఈ సందర్భంగా పర్యావరణవేత్త కుమెర అంకారావు సేవలను పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "14 ఏళ్ల వయసులో ప్లాస్టిక్ వ్యర్థాలు తిని ఒక పక్షి చనిపోవడం చూసి చలించిపోయి, మూడు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణకు అంకితమైన కుమెర అంకారావు గారి నిబద్ధత ప్రశంసనీయం.




మిగతా 2లో

## అయోధ్యలో రామ్ దర్బార్‌లో విగ్రహాల ప్రాణప్రతిష్ఠ..

రామాలయంలో రామ దర్బార్ లో కొలువైన సీతారామ పరివారం..



అయోధ్య రామాలయంలో రెండో దశ

విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

రామ్ దర్బార్‌తో పాటు ఏడు ఉప ఆలయాల్లో విగ్రహాల ఏర్పాటు

ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ పూజలు

101 మంది వేద పండితులతో శాస్త్రోక్తంగా క్రతువు

ఆలయ ద్వారాల నిర్మాణంలో తెలంగాణ రాష్ట్రం భాగస్వామ్యం



అయోధ్య:ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో కొలువుదీరిన బాలరాముడి ఆలయంలో రెండో దశ విగ్రహాల ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది. ఆలయ మొదటి అంతస్తులో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ దర్బార్‌లోని విగ్రహాలకు వేదమంత్రోచ్ఛారణల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## బెంగళూరు తొక్కిసలాట.. కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

బెంగళూరు :రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, ప్రభుత్వ తీరుపై ఆరా తీసింది.అడ్వకేట్ జనరల్ సమర్పించిన స్టేటస్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకున్నామని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది.

"మేము మా అభిప్రాయాలను అడ్వకేట్ జనరల్‌కు తెలియజేశాం. ఆయన దాఖలు చేసిన స్టేటస్ రిపోర్ట్‌ను రికార్డులోకి తీసుకున్నాం. ఈ సుమోటో కేసును రిట్ పిటిషన్‌గా నమోదు చేయాలని రిజిస్ట్రీని ఆదేశిస్తున్నాం" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసు తదుపరి విచారణను జూన్ 10వ తేదీ మంగళవారానికి వాయిదా వేసింది.

# సంపాదకీయం

## మన ఆరోగ్యం కోసం సైకిల్



బాల్యంలో సైకిల్‌ను అబ్బురంగా చూసి, మురిసి, నడిపించే ప్రయత్నాలు చేసి, అనుబంధాన్ని పెంచుకొని, గాయాలు చేసుకొన్న గుర్తులు ఎన్నెన్నో. సామాన్యుడి పుష్పక విమానం, పేదోడి రవాణా ద్విచక్ర వాహనం సైకిల్ లేదా బైసికిల్. అందరికీ అందుబాటు ధరల్లో లభించే ఘన చరిత్ర సైకిల్‌ది. చూడడానికి సరళంగా కనిపిస్తూ, యజమాని ఆరోగ్యాన్ని కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు గొడుగులు పడుతూ, సంతోషాల విందులు వడ్డిస్తూ, ప్రకృతి అందాలను పరిచయం చేస్తూ, పరిశుద్ధ గాలిని అందిస్తూ, హరిత అభివృద్ధికి దోహదపడుతూ, సాహస క్రీడలకు ఉపకరిస్తూ మనకు టుంబాలతో అమూల్య బంధాలను పెనవేసుకున్నది మనం అమితంగా ప్రేమించే సైకిల్. శిలాజ ఇంధనాలను వినియోగించే మోటారు సైకిల్ లేదా బైక్, కారు, బస్సు లాంటి వాహనాల వినియోగం పెరగడంతో పర్యావరణంలో కార్బన్ ఉద్గారాల పెరిగి భూతాపం లాంటి పలు విపత్తులకు దారి తీస్తున్న వేళ, మనకు ఆరోగ్య ప్రదాయిగానే కాకుండా పర్యావరణ హితం కోసం ఉపయోగపడుతున్న సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించడం, ఇతర వాహనాల వినియోగాన్ని తగ్గించడం, సుస్థిరాభివృద్ధికి ఉపయోగపడడం, రేపటి తరానికి సైకిల్ ఉపయోగాలను వివరించడం లాంటి లక్ష్యాలను ప్రపంచ సైకిల్ దినోత్సవం వేదికలు దోహదపడుతున్నాయి. 2025 ప్రపంచ సైకిల్ దినం ఇతివృత్తంగా ఆరోగ్యం, సమానత్వం, సుస్థిరాభివృద్ధికి సైకిల్ వినియోగం అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది.

1817లో ‘కార్ల్ వాన్ డ్రైస్’ అనే వ్యక్తి సైకిల్‌ను కనుగొని, దానికి ‘దండీ హార్స్’ లేదా లవుఫ్‌మెషిన్ లేదా స్విఫ్ట్‌వాకర్ అని నామకరణం చేశాడు. 1880ల్లో బ్రిటీష్ పాలకుల సరదా వాహనంగా భారత్‌లోకి ప్రవేశించిన సైకిల్, అనతి కాలంలోనే ప్రజాదరణ పొందడం, 1900 ల్లో మధ్య తరగతి/ అధిక ఆదాయ వర్గాల మన్ననలు పొందింది. 1923లో ముంబాయ్‌లోని యువకులు సాహసోపేతంగా 70,000 కి.మీ సైకిల్ యాత్రను 5 ఏండ్ల పాటు నిర్వహించి ప్రపంచ పర్యాటన చేయడంతో ప్రజల దృష్టి సైకిల్‌పై పడింది.1930ల్లో భారత ప్రభుత్వం సైక్లింగ్‌ను క్రీడగా భారత సైక్లింగ్ ఫెడరేషన్ వేదిక గుర్తించింది.

1950 ల్లో భారత్‌లో అట్లాస్ సైకిల్స్ తయారీ పరిశ్రమ నెలకొల్పారు. నేడు అన్ని వర్గాల, వయస్సుల వారితో సైకిల్ ఒక విడదీయరాని సంబంధాన్ని ఏర్పరచుకుంది. డిజిటల్ యువతలోనే కాదు, తల్లిదండ్రుల్లో కూడా సైకిల్ పట్ల కొంత నిరాదరణ నెలకొని ఉంది.

మోటారు వాహనాల వరదలో సైకిల్ కొట్టుకుపోతున్నది. సైకిల్ చైయిన్ తెగిపోతున్నది. సైకిల్‌పై తల్లిదండ్రులకే ప్రేమ సన్నగిల్లుతున్న వేళ నేటి పిల్లలు, యువత కూడా సైక్లింగ్‌పట్ల ఆసక్తి చూపడం లేదు. మన ఆరోగ్యం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఉపకరిస్తున్న సైకిల్‌కు పూర్వ వైభవం తేవడానికి నేటి పెద్దలు పూనుకోవాలి. రేపటి ఆరోగ్యకర సమాజ స్థాపనకు విత్తులు నాటాలి.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మొదటిపేజీ తరువాయి

వచ్చే పర్యావరణ దినోత్సవం నాటికి రాష్ట్రంలో 5.58 కోట్ల మొక్కలు పెంచాలని సంకల్పించాం. రాష్ట్రంలో 37,421 చదరపు కిలోమీటర్ల పరిధిలో అడవులున్నాయి. రాష్ట్ర విస్తీర్ణంలో ఇది 23 శాతం. అటవీయేతర ప్రాంతంలోని పచ్చదనంతో కలిపి రాష్ట్రంలో 30.05 శాతం పచ్చదనముంది. దీన్ని 2047 నాటికి 50 శాతానికి తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకున్నాం. పచ్చదనంలో మనం దేశానికే ఆదర్శంగా నిలవాలి. గత పాలకులు ఫోటోల కోసమే చెట్లు నాటేవారు. ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి సవాల్ విసురుతోంది. వర్షాలు కురవడం తగ్గిపోయింది. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. సాగు ప్రమాదంలో పడుతోంది. ఫ్లోరైడ్ పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి. నా మనసుకు దగ్గరగా పర్యావరణ శాఖ ‘గత ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వస్తున్నాడంటే కింద రోడ్ల పక్కనున్న చెట్లు నరికేసేవారు. మేం పర్యటనలకు వస్తుంటే ఎక్కడైనా చెట్లు నరుకుతున్నారా? చెట్లు పెంచడం మన బాధ్యత... నరకడం దుర్మార్గం. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే జైళ్లలో పెడతారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు నరక్కూడదు. వనజీవి రామయ్య నా దగ్గరకు ఎప్పుడు వచ్చినా మొక్క తెచ్చేవారు. ఆయన జీవితమంతా ఊరూరా తిరిగి మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించారు. ఆయన మనందరికీ స్ఫూర్తి. నా చిన్నతనంలో మా గ్రామంలో కేశవ నాయుడు అనే సామాజిక కార్యకర్త కూడా అడవులు నరక్కుండా తీసుకున్న చర్యలు నాలో స్ఫూర్తి నింపాయి. అలాగే నా మనసుకు దగ్గరైన పర్యావరణ శాఖను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్వహించడం సంతోషాన్నిస్తోంది. ‘సీడ్ రాఖీ’తో ఆడబిడ్డలు పర్యావరణానికి దోహద పడాలిప్లాస్టిక్ చాలా ప్రమాదకరం. ప్రకృతిని నాశనం చేస్తోంది. పశువులు ప్లాస్టిక్ తింటే.. వాటి పాలు మనం తాగుతున్నాం. కుళ్లిన చికెన్‌ను చేపలకు మేతగా వేస్తున్నారు. అందుకే పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా... స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం. గుంటూరు, విశాఖలో చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వం దీనిపైన నిర్లక్ష్యంగా వ్యవహరించింది. పట్టణాల్లో 90 శాతం పొడి చెత్తను ఎనర్జీకి ఉపయోగిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో వేస్ట్ కంపోస్టు కేంద్రాలు నెలకొల్పాం. రీ సైక్లింగ్ కింద ఇప్పటికే 87 మున్సిపాలిటీల్లో 157 రెడ్యూస్, రీ యూజ్, రీ సైకిల్ సెంటర్లు ఏర్పాటు చేశాం. ఈ ఏడాది అక్టోబర్ 2 నాటికి 17 కార్పొరేషన్లు, వచ్చే ఏడాది జూన్ 5 నాటికి మొత్తం రాష్ట్రాన్ని ‘సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ రహితంగా మార్చుతాం. 175 నియోజకవర్గాల్లోనూ నగర వనాలు ఏర్పాటు చేస్తాం. మీ అన్నదమ్ముల నక్షత్రాలకు చెందిన మొక్కల విత్తనాలతో తయారుచేసిన సీడ్ రాఖీలను ఆడబిడ్డలంతా కట్టాలి.సుందర నగరంగా అమరావతిటీడీపీ, జనసేన, బీజేపీ ఏపీలో చరిత్ర సృష్టించి నిన్నటికి ఏడాది పూర్తయింది. విధ్వంసం నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం వైపు అడుగులు వేస్తున్నాం. వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ముందుకు వెళుతున్నాం. అమరావతి రాజధాని భవిష్యత్ తరాలకు దిక్సూచిగా మారుతుంది. దేవతల రాజధానిలో మనం ఉంటడం అదృష్టం. సుందర నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం. మియావాకీ తరహా గార్డెన్లు సహా అనేక దేశాల గార్డెన్లు అమరావతిలో పెంచుతాం. ఒకప్పుడు కరెంటు లేని స్థితి నుంచి... ఇప్పుడు మీ ఇంటి పైనుంచి కరెంటు ఉత్పత్తి చేసే స్థాయికి చేరుకున్నాం. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు సోలార్ ప్యానెళ్లు ఉచితంగా అమరుస్తాం. గ్రీన్ ఎనర్జీలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతాం. సలహాదారుగా అంకారావుఈ నెల 21వ తేదీన ప్రధాని మోదీ ఆధ్వర్యంలో విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నాం. అక్కడ ఒకేరోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేస్తాం. యోగా మన జీవితంలో భాగం కావాలి. ఆయుష్ ద్వారా యోగాను ప్రతి ఒక్క ఇంటికి చేర్చేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం. నల్లమల అడువులను పరిరక్షిస్తున్న కొమెర అంకారావును అడవులు, పర్యావరణ శాఖ సలహాదారుగా నియమిస్తున్నాం’ అని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## బహుశా ఆయనకు ఉన్నంత అర్హత నాకు లేదేమో!

మొదటిపేజీ తరువాయి

ఆయనకున్నంత అర్హత బహుశా నాకు లేదేమో అనిపిస్తుంది" అంటూ పవన్ వినమ్రంగా వ్యాఖ్యానించారు. నల్లమల అడవుల పరిరక్షణ కోసం అంకారావు చేస్తున్న కృషి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. అటువంటి వ్యక్తిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు గారికి, అధికారులకు పవన్ ధన్యవాదాలు తెలియజేశారు.పర్యావరణ పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు స్ఫూర్తి అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "చెట్టు-నీరు" వంటి కార్యక్రమాల ద్వారా చంద్రబాబు పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేశారని, ఆయన మార్గదర్శకత్వంలో పర్యావరణ మంత్రిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెప్పారు. "ప్రస్తుతం అటవీ, పర్యావరణ శాఖల బాధ్యతలు నా వద్ద ఉన్నాయి. వచ్చే ఏడాది ఇదే సమయానికి కోటి మొక్కలు నాటడమే కాకుండా, అడవుల్లో కార్చిచ్చులను అరికట్టి, గొర్రెలు, మేకల కాపరులకు అవగాహన కల్పించి, అడవుల నరికివేతను తగ్గించి, అప్పుడు మరింత అనుభవంతో మీ ముందుకొచ్చి మాట్లాడతాను" అని పవన్ కల్యాణ్ అన్నారు.చెట్లు మన జీవితంలో ఎంత కీలకమో వివరిస్తూ, "ఒకప్పుడు ఇళ్లకు దారి చెప్పాలంటే మర్రిచెట్టునో, గోరింటాకు చెట్టునో ఆనవాలుగా చెప్పేవాళ్ళం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. చెట్లు లేని జీవితాన్ని ఊహించుకోలేం. అవి కేవలం పక్షులకే కాదు, ప్రతి ఒక్కరికీ ఆధారం" అని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం పచ్చదనం సాధించాలన్న ముఖ్యమంత్రి లక్ష్యాన్ని చేరుకోవడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి గారు మా అందరికీ రాష్ట్రంలో 33 శాతం కాకుండా, 50 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలని లక్ష్యం నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్‌ను పర్యావరణ పరిరక్షణలో, అటవీ సంరక్షణలో, నగర వనాల్లో తలమానికంగా నిలపడానికి మనమందరం కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చే సూచనలు, సలహాలు స్వీకరించి, వచ్చే ఏడాదికి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకుని ఆయన మెప్పు పొందేలా పనిచేస్తామని పవన్ కల్యాణ్ తన ప్రసంగాన్ని ముగించారు.

## అక్షరానికెన్ని అగచాట్లో..!

మొదటిపేజీ తరువాయి

"చీమలు పెట్టిన పుట్టలు పాముల కిరువైన యట్లు పామరుడు దగన్ హేమంబు గూడబెట్టిన భూమీశుల పాలజేరు భువిలో సుమతీ"అని సుమతి శతకం లో చెప్పబడిన విదంగా దశాబ్ధాల క్రితం నిర్మించిన ప్రెస్ క్లబ్ వ్యవహారం ఉండడటం అనేది అత్యంత సిగ్గుచేటని చెప్పాలి.నాయకులు అంటే ఏమిటీ నాయకత్వం అంటే ఏమిటో నేటి సంఘాల వారినిచూసి ఆదర్శంగా తీసుకోవాల్సిన పరిస్థితి దాపురించడం ఈ రాష్ట్ర పాత్రికేయ వ్యవస్థ చేసుకున్న దౌర్భాగ్య మని చెప్పక తప్పడం లేదు.ఒకనాడు నాయకుడు అంటే తాను నష్టపోయిన నమ్మి ఉన్న నాయకత్వం కోసం తన ప్రాణాలు కూడా ఇచ్చే విదంగా ఉండడం చూసిన రోజులు నుంచి ఎందరు చచ్చిన ఫోటోల కు ఫోజులిచ్చి తమ నాయకత్వాన్ని బలంగా ఉందని గొప్పలు చెప్పుకునే దయనీయ స్థితిలోకి పత్రికా వ్యవస్థ నానాటికి చేరడం చూస్తే సిగ్గుతో తలదించుకొంటోంది అక్షరం. ఏది సత్యం ఏది అసత్య...ఏది నిత్యం...ఏది అనిత్యం ...ఏది ధర్మం ...ఏది అధర్మం.. ఏది శాస్వితం.. ఏది ఆశాస్వితం.. ఏది లోపం.. ఏవరిది లోపం.. ఎందుకింత పాపం చేస్తున్నామనే విచక్షణ లేని పాత్రికేయ లోకం లో ఉన్నామని అనుకుంటేనే ఆవేదన చెందుతుంది అక్షరం. మరి ఇలాంటి మేధావులు కమిటీ మెంబర్ల ఉండి కూడా అక్షర జ్ఞానం లేని వారికి ,ఆయోగ్యుల కు అక్రెడిషన్ ల మంజూరుకు గత ప్రభుత్వ హయాంలో ఎందుకు ఆమోద ముద్ర వేసారో నిగ్గదీసి అడిగితే అందుకు సమాధానం చెప్పే ఇది లేక కుంటి సాకులు వెతికి పలాన వాడు అది ఆ పలాన వ్యక్తి ఆ పార్టీ ,ఆ పత్రిక అది ఇది అని సొల్లు కూతలు,కారు కూతలు కూయిస్తూ తమ ఉనికికి ప్రమాదం వస్తుందని తెలిస్తే ఎంతకయిన బరితెగింపు విధానం అనుసరించే వారి తో కలిసి బ్రతకడం అనేది నేటి ఈ పరిస్థితి దాపురించింది. సమర్థవంతంగా పాలన అందించడం లో అవిశ్రాంత పటిమ కలిగిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నా కూడా యువనాయకత్వం తో అందరిని మెప్పు తో భావి ముఖ్యమంత్రి గా పరిణతి చెందబోతున్న నారాలోకేష్, సమాజ మార్పు కోసం పాటుపడుతున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని ఈ ప్రభుత్వం లో కూడా పత్రికా వ్యవస్థ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొవాల్సి వస్తోందంటే కేవలం పాత్రికేయుల జీవితాలతో చెలగాటం ఆడుతూ సంఘాల ముసుగులో తమ సంచులు నింపుకోవడానికి చూస్తున్న ఈ సంఘ నాయకుల దురంకారా చేష్టలకు నిదర్శనమనే చెప్పాలి.నలుగురు బాగు కొరలేని నలుగురు శ్రేయస్సు కోసం పనిచేయడం చేతకాక దుశ్శాలవాల ముసుగులో దుర్మార్గపు పనులు చేసే వారి దుర్మార్గం బట్టబైలు అయ్యినప్పుడే ఈ పత్రికా సమాజం బాగుపడుతుందని ఆశించక తప్పదు.

## అయోధ్యలో రామ్ దర్బార్‌లో విగ్రహాల ప్రాణప్రతిష్ఠ..

మొదటిపేజీ తరువాయి

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ లు జరిపారు.గురువారం ఉదయం 11:45 గంటలకు అభిజి త్ ముహూర్తంలో ప్రధాన ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమం సుమారు మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగింది. మొత్తం 101 మంది వేద పండితులు పాల్గొని శాస్త్రోక్తంగా మంత్రాలు పఠిస్తుండగా రామ్ దర్బార్‌లోని విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ చేశారు. ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ నూతన విగ్రహాలకు హారతి ఇచ్చి, పూజలు నిర్వహించారు. రామ్ దర్బార్‌తో పాటు ఆలయ ప్రాంగణంలో ఉన్న ఏడు ఉప ఆలయాల్లో కూడా ఇదే సమ యంలో విగ్రహ ప్రతిష్ఠలు జరిగాయి.ఈ కార్యక్రమానికి హాజరయ్యే ముందు, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తొలుత అయోధ్యలోని ప్రసిద్ధ హనుమాన్ గఢీ ఆలయాన్ని సందర్శించి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన రామాలయ ప్రాంగణానికి చేరుకున్నారు.

తెలంగాణ నుంచి అయోధ్యకు ద్వారాలు

రామ్ దర్బార్ మందిరానికి అవసరమైన ద్వారాలను తెలంగాణ రాష్ట్రం నుంచే పంపించడం విశేషం. వీటితో పాటు, ఆలయ ప్రాంగణంలోని 14 ఉప ఆలయాలకు కూడా ద్వారాలను ఇక్కడి నుంచే తయారుచేసి పంపించారు.

2024 జనవరి 22న బాలుడి రూపంలో రామ్ లల్లా రామ జన్మభూమి అయోధ్యలోని గర్భగుడిలో ప్రతిష్టించబడ్డాడు. అప్పటి నుంచి అయోధ్యకు భారీ సంఖ్యలో రామయ్య భక్తులు చేరుకుంటున్నారు. అయితే ఇప్పుడు రామాలయ ప్రాంగణంలో మరో అరుదైన ఘట్టం పూర్తి అయింది. మర్యాద పురుషోత్తమ భగవానుడు శ్రీరాముడు రామమందిరంలోని మొదటి అంతస్తులోని తన రాజ దర్భార్ లో రాజుగా సీతా సమేతుడై ఆసీనుడయ్యాడు. దీంతో అయోధ్య మరో సువర్ణ అధ్యాయాన్ని సృష్టించింది. రామ దర్భలో ప్రతిష్టించినవి కేవలం చూసేందుకు విగ్రహాలు కాదు.. అది యుగంలో రామయ్య పాలనకి సజీవ దృశ్యం.ఈ రామ దర్భార్ లో శ్రీరాముడు భార్య సీతా దేవిలతో పాటు సోదరుడు లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నులు, భక్త హనుమంతుడు. గురు వశిష్ఠ మహర్షి కూడా ఆశీనులై ఉన్నారు. ఈ దృశ్యం మొత్తం వేదాలు, పురాణాలలో చెప్పబడిన త్రేతా యుగంలోని అద్భుతమైన రామరాజ్యాన్ని మనకు నేరుగా గుర్తు చేస్తుంది. గోస్వామి తులసీదాస్ రామచరితమానస్ రాసిన రామరాజ్యం మూడు లోకాలలో ఏర్పడింది.. సమస్త దుఃఖాలు తొలగి.. ఆనందం మొదలైంది.. అన్న మాటలకు ఇప్పుడు ఈ రామ దర్భార్ తో నేడు అయోధ్యలో సజీవ దృశ్యంగా కనుల ముందు నిలిచింది.

రామరాజ్య ఆస్థానం ఎలా ఉంది?

రాముడి ఆస్థానం న్యాయం, కరుణ, ఆధ్యాత్మికతకు చిహ్నంగా ఉండేది. సింహాసనంపై కూర్చున్నప్పుడు రాముడు తన ప్రజల ప్రతి సుఖ దుఃఖాన్ని తన బాధ్యతగా భావించాడు. కేవలం రాజు మాత్రమే కాదు, అతను ఒక ‘రాజర్షి’. తపస్సు, త్యాగం , సేవలకు సజీవ స్వరూపం. ఆస్థానం దృశ్యం అద్భుతంగా ఉంది. బంగారంతో పొదిగిన సింహాసనం, సింహాల బొమ్మలు, శ్రీరాముడి కుటుంబం, దాని చుట్టూ నిలబడి ఉన్న సేవకులు, అలంకరించబడిన వేదిక. ఇది కేవలం నిర్మాణ కళ కాదు.. ఇది హిందువుల రామ రాజ్యం విశ్వాసానికి రూపం.

రామ రాజ్యం వైపు తొలి అడుగు

అయోధ్యలో ప్రారంభమైన రామ దర్భార్ నేటి యుగపు ప్రజలకు రామరాజ్యం కేవలం ఒక ఊహ కాదు.. ఒక సజీవ ప్రేరణ అని భరోసా ఇస్తుంది. రామరాజ్యం అంటే సత్యం, న్యాయపాలన, ప్రజల సంక్షేమం, రాజు నిరంతర సేవ అని ఈ న్యాయస్థానం మనకు గుర్తు చేస్తుంది. నేడు రామ భక్తులు ఈ రామ దర్భార్ లోకి అడుగు పెట్టినప్పుడు వారు త్రేతా యుగం అంటే స్వర్ణయుగానికి చేరుకున్నట్లుగా ఉంటుంది. ఇక్కడ రాముడి పేరు ప్రతి దిశలో ప్రతిధ్వనిస్తుంది. కనుక రండి, అయోధ్య ధామ్ , రాముడి న్యాయస్థానాన్ని చూడండి. ఇది కేవలం ఒక దర్శనం కాదు.ఇది ఒక యుగం అనుభవం. రామరాజ్యం వైపు మొదటి అడుగు ఇక్కడి నుండే ప్రారంభమవుతుంది.

## ప్రెస్ అకాడమీ ఛైర్మన్ గా ఆలపాటి బాధ్యతలు స్వీకరణ

మొదటిపేజీ తరువాయి

ఛైర్మన్ నాలుగు దశాబ్ధాలుగా పాత్రికే య రంగం లో ఉన్నతమైన సేవలందించారన్నారు.ఈ సందర్భంగా అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ఛైర్మన్ సురేష్ కుమార్ ను శాలువాతో సత్కరిం చారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు పాత్రికేయులు వారిని అభినందించి సత్కరించారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుపరిపాలన కు ఏడాది పండగ కార్యక్రమం

### బాణాసంచా కాల్చి దీపావళి - ముగ్గులు పోటీలు తో సంక్రాంతి వేడుక నిర్వహణ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు దక్షిణ నియోజకవర్గంలో సుపరిపాలన మొదలై ఏడాది పండుగ – పీడ విరగడై ఏడాది కార్యక్రమం కనుల పండుగా జగదాంబ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నిర్వహణలో రాష్ట్రంలో సుపరిపాలన మొదలై ఏడాది – పీడ విరగడయి ఏడాది పూర్తయిన నేపథ్యంలో జగదాంబ జంక్షన్ లో సంక్రాంతి, దీపావళి కూటమి నాయకులతో కలిసి దీపాలు వెలిగించి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. జగదాంబ జంక్షన్ నుంచి ఎల్లమ్మ తోట అమ్మవారి దేవాలయం వరకు ముగ్గులు పోటీలు లో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా నియోజవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు.సాంస్కృతిక కార్యక్రమంతో యువత సంబరాల్లో పాల్గొన్నారు. కోలాటం, తప్పుడు గుళ్ళు, నృత్య ప్రదర్శన ,నిర్వహించారు.చివరగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు, సాంస్కృతిక కార్యక్రమములో పాల్గొన్న వారికి బహుమతులు ఎమ్మెల్యే వంశీఅందజేశారు.జనసేన పార్టీ పెద్దలు, కూటమి కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నియోజవర్గంలో వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులు చట్టాలను కేంద్రం పునరుద్ధరించాలి

**9 న ఆల్ ఇండియా కార్మిక సంఘాలకు మద్దతు**
**11న రాష్ట్రము లో పాత్రికేయుల డిమాండ్స్ డే.**
**జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల**

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



దేశ వ్యాప్తముగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేసినందున వాటిని తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ ఈ నెల 9న ఆల్ ఇండియా కార్మిక సంఘాలు నిర్వహించే వివిధ కార్యక్రమాలకు వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్, బ్రాడ్ కాస్ట్, చిన్న, మధ్య పత్రికల సంఘాలు మద్దతు ఇవ్వడం జరుగుతుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి(ఎన్. ఏ. జె) గంట్ల శ్రీనుబాబు. విశాఖ జిల్లా అధ్యక్షులు. పి నారాయణ లు తెలిపారు.గురువారం డాబాగార్డెన్స్ కూడలి ప్రాంగణంలోని ఒక ప్రైవేట్ కార్యాలయం లో వీరు ఏర్పాటు చేసుకున్న సమావేశం లో మాట్లాడుతూ దేశ వ్యాప్తముగా 44 కార్మిక చట్టాలను కేంద్రం రద్దు చేయగా అందులో వర్కింగ్ జర్నలిస్టుల చట్టం 1955.. వేతనాల చెల్లింపులు చట్టం 1958 ని రద్దు చేయడం తగదన్నారు.. కేంద్రం తాజాగా కీలక చట్టాలు రద్దు చేయడం వల్ల జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటారని వీరు పేర్కొన్నారు. వీటిని పునరుద్ధరణకు కేంద్రం చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. అలాగే ఈ నెల 11న పాత్రికేయుల డిమాండ్స్ డే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర వ్యాప్తము గా నిర్వహించనున్నట్లు వీరు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న తరుణంలో. వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన అనేక అంశాలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఇందుకు సంబందించిన అనేక డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ఆరోజు జిల్లా కలెక్టర్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు, ప్రజా ప్రతినిధులుకు ఇలా అందరికి అందిస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులంతా భాగస్వాములు కానున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలోఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు. బ్రాడ్ కాస్ట్ జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు కింతాడ మదన్. చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షులు జగన్మోహన్ కార్యదర్శి కె. శ్రీనివాస్. ఆర్గనైజింగ్ సెక్రటరీలు ధవలేశ్వరపు రవికుమార్ సాంబశివరావు. ప్రసాద్ తదితరులంతా పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ ను నియమించిన కేంద్ర ప్రభుత్వం మరోసారి ఫలించిన ఎంపీ శ్రీభరత్ కృషి



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

విశాఖ వాసులకు కేంద్ర ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. విశాఖ కేంద్రంగా ఏర్పడనున్నవిశాఖ రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ గా శ్రీ సందీప్ మాథూర్, ప్రస్తుత (సిగ్నల్ మాడర్నైజేషన్)/రైల్వే బోర్డ్ ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఫలించిన ఎంపీ భరత్ కృషివిశాఖ కేంద్రంగా ఏర్పడనున్నవిశాఖ రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ ను నియమించాలి అని జనవరి 21 వ తేదీన విశాఖ ఎంపీ శ్రీభరత్ రైల్వే మినిస్టర్ కు లేఖ ద్వారా వివరించారు. విశాఖ రైల్వే జోన్ కు సంబంధించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి అంటే ఖచ్చితంగా జనరల్ మేనేజర్ ను నియమించాలి అని ఎంపీ శ్రీభరత్ లేఖ ద్వారా విన్నవించారు. కేంద్ర ప్రభుత్వం లేఖ కు స్పందిస్తూ విశాఖ రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ ను ఈ సందర్భంగా నియమించింది.

**విశాఖ వాసుల కల తీరనుంది. – విశాఖ ఎంపీ శ్రీభరత్**

విశాఖ రైల్వే జోన్ ప్రతి విశాఖ వాసి కల అని, అది తీరేందుకు కృషి చేస్తున్నాను అని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఇప్పటికే వాల్తేరు డివిజన్ తో కూడిన రైల్వే జోన్ మనకు సాకారమైంది అని, అంతే కాకుండా త్వరితగతిన గజెట్ నోటిఫికేషన్ కూడా వచ్చేలా కృషి చేస్తానని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ DRUCC% మెంబెర్ చలసాని గాంధీ, ఇతర రైల్వే సంఘ నాయకులు ఎంపీ శ్రీభరత్ కు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రైనేజ్ పూడికతీత పనులకు శంకుస్థాపన



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

కొమ్మాది నుంచి పీఎం పాలెం క్రికెట్ స్టేడియం వరకూ రూ.74.50 లక్షలతో నేషనల్ హైవే కి ఇరువైపులా డ్రైనేజ్ పూడిక తీసే పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా డ్రైనేజ్ పూడిక తీయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వర్షాలు పడినా.. డ్రైనేజీ పొంగినా.. కాల్వల్లో మురుగంతా రోడ్డు మీదకి చేరి వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందన్నారు. జీవీఎంసీ 5, 6, 7 వార్డులకు ఉపయుక్తంగా ఉండే ఈ పనులను వర్షా కాలం లోపే త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో భీమిలి జనసేన ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు మొల్లి హేమలత, పిల్లా మంగమ్మ, కూటమి నాయకులు పిల్లా వెంకట్రావు, మొల్లి లక్ష్మణరావు, అచ్యుతరావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయండి.

### సి ఆర్. ప్రెస్ అకాడమీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపి విజ్ఞప్తి చేసిన ఏ.పీ.ఎం.పీ.ఏ.

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

ఏపీ సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ గురువారం ఉదయం విజయవాడ నగరంలోని సిద్ధార్థ అకాడమీ సమీపంలో ఉన్న సీఆర్ ప్రెస్ అకాడమీ లో సీఆర్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏ.పీ.ఎం.పీ.ఏ. నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల స్పందిస్తూ వారి సంక్షేమానికి నూతన సి.అర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కృషి చేయాలని కోరారు. గత కొంతకాలంగా జర్నలిస్టు సంక్షేమ పథకాలు ఆగిపోయి ఉన్నాయని వాటి పునరుద్ధరణకు తక్షణం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ మీడియా ప్రతినిధులు అందరికీ అక్రిడిటేషన్ సకాలంలో అందే విధంగా ప్రభుత్వం జీవో విడుదల



చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యేమినేని వెంకట రమణ, రాష్ట్ర కార్యదర్శి మత్తి శ్రీకాంత్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి చైతన్య,విజయవాడ సిటీ అధ్యక్షుడు తుళ్లూరి అనిల్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు విజయ్ బాబు,నగర నాయకులు రాజా, "అంతదాత్మ" శ్రీనివాసరావు,ప్రశాంత్, ఎన్.ఎస్.ఆర్.,డి కోటేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొని ఎస్ అకాడమీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## మెగా డీఎస్సీకి పకడ్బందీ ఏర్పాట్లు- వివిధ మార్గాల్లో ప్రత్యేక బస్సు సర్వీసులు

- పటిష్ట బందోబస్తు ప్రణాళిక అమలుకు చర్యలు
- సమన్వయ శాఖల అధికారులు సమష్టి కృషితో పనిచేయండి
- ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా డీఎస్సీ – కంప్యూటర్ బేస్ట్ టెస్ట్ (సీబీటీ)ను ఈ నెల 6 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనుందని.. జిల్లాలో డీఎస్సీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.

మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ లక్ష్మీశ గురువారం పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఏర్పాట్లపై సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఎన్టీఆర్ జిల్లాకు తెలంగాణలో ఒక కేంద్రంతో పాటు మొత్తం 11 కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు జరుగుతాయన్నారు. సెషన్ – 1కు 16,964 మంది, సెషన్ – 2కు 15,287 మంది అభ్యర్థులను కేటాయించినట్లు వివరించారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లను 10 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలవద్ద పటిష్టబందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాలవద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం వివిధ మార్గాల్లో ప్రత్యేకంగా బస్సులు నడపాలని ప్రజా రవాణా శాఖ అధికారులకు సూచించారు. హాల్‌టికెట్‌లో ఏవైనా తప్పులు ఉంటే ధ్రువీకరణ పత్రాల ఆధారంగా కేంద్రాల వద్ద సరిదిద్ది పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. అభ్యర్థులు సందేహాల నివృత్తికి, సహాయానికి కంట్రోల్ రూమ్ నంబర్ల (79814 56441, 94405 06411)లో సంప్రదించ వచ్చన్నారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఈవో యూవీ సుబ్బారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీపీ కేజీవీ సరిత, వివిధ అధికారులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలు: అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల (అనంతగిరి, కోదాడ మండలం, నల్గొండ జిల్లా), శ్రీ వాహిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (తిరువూరు), లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ (మైలవరం)తో పాటు విజయవాడలో అయాన్ డిజిటల్ జోన్ – కండ్రిక, పీఎస్‌సీఎంఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎస్‌వీటీ ఇన్ఫోటెక్–గవర్నర్‌పేట, లైఫ్ బ్రిడ్జ్ ఇన్ఫో టెక్నాలజీస్– గొల్లపూడి, ఎస్ఆర్‌కే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్నారై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, శ్రీలక్ష్మీ కంప్యూటర్స్–గొల్లపూడి, శ్రీ విజయదుర్గ ఐటీ ఇన్ఫో సొల్యూషన్స్ – కానూరు.

## హరితాంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములుకండి...

- **రాష్ట్రంలో 29 శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతం, జిల్లాలో 11 శాతం హరిత విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచుదాం**
- **రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు, జిల్లాలో 2 లక్షల 60 వేల మొక్కలను నాటి స్వర్ణాంధ్రను సాకారం చేద్దాం**
- **రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్**

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:



మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం -2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి వద్ద నగరవనం వద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ మొక్కలను నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మొక్కలు నాటుదాం.... పర్యావరణాన్ని కాపాడుదాం... అనే వినాదంతో రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతౌల్యత పాటు జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు.పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెట్టును అమ్మతో పోలుస్తూ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక చెట్టు నాటండి) అని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. చెట్లను పెంచడం వల్ల కలిగే లాభాలను మన పిల్లలకు నేర్పి వారిలో అవగాహన పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న 29 శాతం గ్రీనరీని స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి 50 శాతం పెంచేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. మొక్కలు నాటుదాం వాటిని సంరక్షిద్దాం అనే వినాదంతో హరిత విస్తీర్ణాన్ని పెంచి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవుదామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

**వసంత గ్రీన్ ప్రాజెక్టును అమలు చేస్తున్నా: ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**

స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేడు పర్యావరణ సమతౌల్యత దెబ్బ తినడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. బుడమేరుకు ఆకస్మిక వరదలు సంభవించి నష్టాన్ని కలిగించా యని ఉదహరించారు. పకృతిని దూరం చేయకుండా దగ్గరకు తీసుకుందాం అన్నారు. చెట్లను పెంచడం సామాజిక స్పృహగా భావించి ప్రకృతిని కాపాడుకుందాం అన్నారు. తాను ప్రకృతి ప్రేమికుడునని వసంత గ్రీన్ ప్రాజెక్ట్ పేరుతో పెద్దఎత్తున మొక్కలనునాటి సంరక్షిస్తున్నానని శాసనసభ్యులు అన్నారు.హరిత విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మానసిక వికాసానికి యోగాంధ్ర దోహదపడుతున్నట్లే పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలను నాటి పచ్చదనం పెంచుదామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 11 శాతం ఉన్న గ్రీనరీని 33 శాతం పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు, రహదారులకు ఇరుపక్కల, గ్రామపంచాయతీలు, అంగన్వాడీలు, దేవాలయాల ఆవరణలో అటవీ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ శాఖల సమన్వయంతో ఈ ఏడాది 2 లక్షల 60 వేల మొక్కలను నాటేలా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య, జిల్లా అటవీ శాఖ అధికారి జి. సతీష్, డిపిఓ పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము, జిల్లా అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.శ్రీనివాసుల రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పి.రాజు తదితరులు ఉన్నారు.

## విద్యా సౌకర్యాల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం వేగవంతమైన చర్యలు

**పాఠ్యపుస్తకాలు, బెల్ట్‌లు & బ్యాగులు సిద్ధం**
**స్కూల్స్ ప్రారంభించే నాటికి పుస్తకాలు, ఇతర సౌకర్యాలు పంపిణీ కి సిద్ధం**
**- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు, నిఘంటువులు తదితర విద్యా సౌకర్యాల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కోరుకొండ మండలం కోరుకొండ జెడ్పీ హై స్కూల్ ను సందర్శించి, అక్కడ స్టాక్ చేసిన పుస్తకాలు, కిట్స్ వివరాలు కలెక్టర్ తెలుసుకోవడం జరిగింది. కలెక్టర్ వెంట జిల్లా పాఠశాల విద్యా అధికారి కె వాసు దేవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, విద్యార్థులకి స్కూల్స్ ప్రారంభించే నాటికి పుస్తకాలు ఇతర సౌకర్యాలు కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కోరుకొండ జెడ్పీ హై స్కూల్ లో పాఠ్య పుస్తకాలు, బెల్ట్‌లు %d% బ్యాగులు కిట్స్ పంపిణీ కి సిద్ధం చెయ్యడం జరిగిందన్నారు. పాఠ్యపుస్తకాల కేటాయింపు 28,935 ( 100శాతం ) కంటే అధికంగా సిద్ధం చెయ్యడం జరిగిందన్నారు. విద్యార్థుల వయస్సు, తరగతులను దృష్టిలో పెట్టుకొని బ్యాగులు మూడు పరిమాణాలలో పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్న పరిమాణం బ్యాగులు: 868 , మధ్యస్థ పరిమాణం: 1511 , పెద్ద పరిమాణం: 3610 పూర్తిగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులు 419 పంపిణీ కి సిద్ధం చెయ్యడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి విద్యార్థులందరికీ సమగ్ర విద్యా ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోరుకొండ మండలం లో బాలికలు (1 నుండి 5వ తరగతి): 1030 , బాలురు (1 నుండి 5వ తరగతి): 953 , ఆరు నుండి 8వ తరగతి: 993 , తొమ్మిది నుండి 10వ తరగతి: 744 మంది మొత్తం 3720 మంది విద్యార్థులు ఉన్నట్లు డి ఈ వో కే వాసుదేవరావు తెలిపారు.

## యోగ సాధనలో పాల్గొనే వారందరూ డ్రస్ కోడ్ వలన ఆహ్లాదకరంగా ఉంటుంది

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలో గ్రాంట్ ట్రంక్ రోడ్డు మార్గంలో జిల్లా స్థాయి యోగంధ్రా కార్యక్రమం లో 10 వ రోజు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జేసి హాజరయ్యారు.జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ జూన్ 21వ తేదీ వరకు నిర్వహించే యోగ సాధన మాస ఉత్సవాల్లో భాగంగా ప్రతినిత్యం ప్రజలు యోగ సాధనలో పాల్గొని యోగసాధన చేయవలసినదిగా తెలియజేశారు. ఉదయాన్నే యోగ సాధనకు సిద్ధమయ్యి మంచి డ్రస్ కోడిని పాటించినట్లయితే మరింత ఉత్సాహంగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతినిత్యం ఉదయాన యోగ సాధన చేయడం వలన శరీరం ఎంతో ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటుందని తద్వారా రుగ్మతలు రాకుండా శరీరం ఆరోగ్యంవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. .జూన్ 21వ తేదీన విశాఖపట్నం నందు నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం జిల్లా నుంచి శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా కె వెంకటేశ్వర రావు, యోగాంధ్ర జిల్లా సమన్వయ కర్త అధికారి పి. కాజియా, జిల్లా ఆయుష్ ఆయుర్వేద అధికారి డా. కె సీహెచ్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టిసీమలో ఏర్పాటుచేసిన యోగాంధ్ర, వనమహోత్సవంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు.

ప్రజా భూమి, జీలుగుమిల్లి



11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గురువారం పోలవరం మండలం పట్టిసీమ రివర్ ఇన్ రిసార్ట్ వద్ద గోదావరి గట్టున నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరయ్యారు. యోగాసనాలు చేసి యోగ యొక్క గొప్పతనాన్ని చాటారు. యోగ చేయడం వల్ల మానవుని శరీరంలోని అన్ని అవయవాలు ఆరోగ్యవంతంగా పనిచేస్తాయని యోగాకు అలవాటు పడినవారు మానుకోరని అన్నారు. యోగా నిత్యం చేసేవారు ఆరోగ్యంగా దృఢత్వంగా ఉంటారన్నారు.

**మొక్కలు నాటిన ఎమ్మెల్యే చిరి బాలరాజు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.ప్రపంచం పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం అటవీ శాఖ ఆధ్వర్యంలో లో పట్టిసీమ లో ఏర్పాటు చేసి వన మహోత్సవ కార్యక్రమం లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. పట్టిసీమ గ్రామంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకం ఎంతో దోహదపడుతుందని అన్నారు.మానవలి అంత ఆరోగ్యం గా ఉండాలంటే మనచుట్టూ పచ్చదనం తో మొక్కలు నాటలని అన్నారు. మొక్కలు నాటడం తో పాటు వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకువాలని కోరారు. మొక్కలు నరకకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఆర్డీఓ రమణ. యోగా కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కల నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజా భూమి, కామవరపుకోట



మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డిప్యూటీ రేంజర్ శ్రీను అన్నారు.ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం కామవరపుకోట గ్రామంలో ఈరోజు వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భం గా వన మహోత్సవ మొక్కలు నాటే కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్స్ డి.శ్రీను , బి.రాజు మరియు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ వీరబాబు మొక్కలు నాటడం జరిగింది, వారితో పాటు జనసేన సీనియర్ నాయకులు నందూరి.ప్రభాకర్ ,వెంకన్న బాబు, బీజేపీ అధ్యక్షుడు భాను ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## పామాయిల్ కు గిట్టుబాటు ధర కల్పించాలి

**వారం రోజుల్లోనే రైతులకు డబ్బులు జమ చేయాలి:పామాయిల్ గ్రోయర్ మండల ఇన్చార్జి చాట్రాతి ప్రసాద్**

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



పామాయిల్ కు గిట్టుబాటు ధర కల్పించాలని పామాయిల్ గ్రోయర్ మండల ఇన్చార్జి చాట్రాజ్ ప్రసాద్ డిమాండ్ చేశారు. జీలుగుమిల్లి మండలంలోని రైతుల అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు.20 వేల రూపాయలు టన్ను గిట్టుబాటు ధర ఇవ్వాలని, ఓ ఈ ఆర్ సంబంధం లేకుండా రైతులకు నేరుగా డబ్బులు చెల్లించాలి. ఏడు రోజులు లోపలిని డబ్బులు రైతులకు జమ చేయాలి. ఎక్కడలేని విధంగా టన్నుకు వంద రూపాయలు తగ్గించుకొని డబ్బులు వేయమంటే అదే రోజున వేస్తున్నారని, లేదంటే 16 రోజులు పైనే రైతులకు డబ్బులు జమ చేస్తున్నారని ఆయన అన్నారు. మా పంట,మా డబ్బు వ్యాపారం చేస్తూ మా పొట్ట కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే దిగుమతి సుంకం తో రైతులు నట్టేట మునిగే పరిస్థితి నెలకొందని, గిట్టుబాటు ధర లేకపోతే చేతికొచ్చిన చేలు తీసివేసే పరిస్థితి నెలకొందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాణిజ్య పంటల పైన మొగ్గు చూపుతూ, విదేశీ మార్గదర్శ్యం పైన ఆశలు చూపుతూ, ఆయిల్ దిగుమతి పైన శుంకాలు తగ్గించి రైతులను కోలుకోని లేని విధంగా దెబ్బ కొడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ఈ ఆర్ 19 నుండి 22 వరకు వచ్చిన రైతులకు అదే రేటు ఇస్తున్నారని ఆయన అన్నారు. సమావేశంలో చాట్రాతి భవాని శేఖర్ ,కే ఎల్ ఎన్ ప్రసాద్, పేరం జగదీష్, ఉప్పల శంకర్రావు, ఉప్పల సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

## వేలేరుపాడులో వన మహోత్సవం

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పాఠశాలల ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ భుజంగం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీహరి ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు అటవీ శాఖ సిబ్బంది అందించిన పలు రకాల మొక్కలను విరివిగా నాటారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వీఆర్ఏలు రెవిన్యూ ఎంపీడీవో కార్యాలయాల సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది తోపాటు కుటమి నాయకులు తెలుగుదేశం మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్, కార్యదర్శి కట్టం రాంబాబు, మాజీ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు, నాయకులు కరటూరి రాధాకృష్ణ, కొమ్మన వెంకటేశ్వర్లు, తెలుగు యువత మండల అధ్యక్షుడు కోటిపల్లి ముత్యాలరావు, డాక్టర్ సలీం, జనసేన ,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుకు అండగా వికసిత్ కృషి సంకల్ప అభియాన్

**జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా.**

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు రైతులకు మరింత చేరువయ్యేందుకు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ తోడ్పడుతుందని ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ భాషా అన్నారు. మండలంలోని కాపవరం, పందుగూడెం, బందర్ల గూడెంలలో గురువారం వెంకట్రామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం, ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా హాజరైన షేక్ హబీబ్ బాషా మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రైతు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా, కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు రైతులకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని ప్రకటించిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయంలో రైతులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలైన ప్రధానమంత్రి కిసాన్ సమన్ నిధి, ప్రధానమంత్రి కిసాన్ మాన్ – దన్ యోజన, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, నేషనల్ బి కీపింగ్ అండ్ హనీ మిషన్, నమో డ్రోన్ దీదీ, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, పరం పరాగత్ కృషి వికాస్ యోజన, ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన వంటి మొదలగు పథకాలు గూర్చి రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ చేపడుతున్న మట్టి నమూనాలు సేకరణ, రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ, కవులు కార్డులు, అన్నదాత సుఖీభవ మొదలగు పథకాల గూర్చి రైతులకు తెలిపారు. రైతులు తప్పనిసరిగా శాస్త్రవేత్తలు మరియు అధికారుల సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ, వ్యవసాయంలో మంచి యాజమాన్య పద్ధతులను అమలు చేస్తూ,ఖర్చులు తగ్గించుకొని నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ మేరీ రాణి, జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు లలిత సుధా , కె. ఆర్. పురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి .జి బుజ్జి బాబు, ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ ఇ.రేఖ, కృషి విద్యానకేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎ.దేవి వర ప్రసాద్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు, పశువర్ధక శాఖ డాక్టర్ విజయ్ కుమార్, స్థానిక వ్యవసాయ సహాయకులు ఎస్ భవాని, కె వజ్రాల రాజు, టి కిరణ్ కుమార్ , గ్రామ రైతులు ఈ కార్యక్రమమునకు హాజరయ్యారు .

## రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశం.**

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు




వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా సమావేశ మందిరంలో అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో 'వాతావరణ మార్పులు – రైతుల పురోగాభివృద్ధి' అంశంపై గురువారం జరిగిన సమావేశానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రైతులు ఇప్పటి నుంచే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఖచ్చితమైన వాతావరణ సూచనలు అందించడం, సీజన్ వారీగా పంట ఎంపికకు మార్గనిర్దేశం, పురుగు మందులను సిఫార్సు, పంట సమయాలను అంచనా వేయడానికి ఏఐ దోహదం చేస్తుందని ఎంపీ తెలిపారు. ఏఐ వినియోగం ద్వారా తక్కువ పెట్టుబడితో ఆశాజనకంగా పంట దిగుబడులు సాధించడానికి వీలు కల్పిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా పెట్టుబడులు ఖర్చు తగ్గించుకునే వీలుందని ఎంపీ వెల్లడించారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతికతను అందిపుచ్చుకునేలా ప్రోత్సహిస్తుందని ఎంపీ స్పష్టం చేశారు. పురుగు మందుల పిచికారి వంటి అవసరాలకు రాయితీపై డ్రోన్లు మంజూరు చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ప్రతి రైతు కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడానికి ప్రభుత్వం మార్గనిర్దేశం చేస్తుందని, ఏఐ ఆవిష్కరణ ప్రస్తుతం అనుకూలంగా ఉందని, వ్యవసాయానికి బలమైన, మరింత స్థిరమైన భవిష్యత్తును రూపొందిస్తుందని ఎంపీ మహేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తనకు రైతుల సమస్యల పట్ల అవగాహన ఉందని, ఈ సమస్యలకు సాంకేతిక వినియోగం పరిష్కారం చూపుతుందని తెలిపారు.

## పామాయిల్ రైతులకు కనీస మద్దతు ధర కల్పించండి

**కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినతి.**

**ఢిల్లీలోని కార్యాలయంలో స్వయంగా కలిసి వినతి పత్రం అందజేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు కనీస మద్దతు ధర కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలోని వాణిజ్య భవన్ లో కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ ను కలిసి ఎంపీ మహేష్ కుమార్ వినతి పత్రం అందజేశారు. 2025 మే 31న విడుదలైన కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు నోటిఫికేషన్ను వెనక్కి తీసుకుంటూ, క్రూడ్ ఎడిబుల్ ఆయిల్స్‌పై 50 శాతం కస్టమ్స్ డ్యూటీ విధించడం ద్వారా రైతులకు ప్రతి మెట్రిక్ టన్నుకు రూ.22,000 రైతులకు లభించే అవకాశం ఉందని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్‌లో పామాయిల్ సాగు చేస్తున్న రైతులు, ముఖ్యంగా ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించిన వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపీ వివరించారు. దిగుమతులపై సుంకాన్ని 27.5 శాతం నుండి 16.5 శాతానికి తగ్గించడం వల్ల రెండు నెలల్లోనే కనీస మద్దతు ధర ధర రూ.1,25,000 నుండి రూ.1,11,000కి తగ్గిందని ఎంపీ తెలిపారు. విదేశీ మారకాన్ని ఆదా చేయాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పామాయిల్ పంట సాగును ప్రోత్సహిస్తున్నాయని, 1986లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు తొలిసారి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గంలోని పెదవేగి మండలంలో ఆయిల్‌పామ్ సాగును ప్రారంభించారని ఎంపీ మహేష్ కుమార్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. 1990లో కేంద్ర బయోటెక్నాలజీ శాఖ తొలిసారిగా ఏపీలో వెయ్యి హెక్టార్లలో పామాయిల్ సాగుకు ప్రోత్సాహకంగా రాయితీలు, కనీసం మద్దతు ధర హామీ ఇచ్చిందని ఎంపీ వివరించారు. ప్రస్తుతం 2.5 లక్షల ఎకరాలలో పామాయిల్ సాగు చేస్తున్నారని, 2.5 లక్షల మంది రైతులు నేరుగా, మరో 10 లక్షల మంది పరోక్షంగా జీవిస్తున్నారని ఎంపీ తెలిపారు. ఈ నేపథ్యంలో పామాయిల్ రైతులను ఆదుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు.

## మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నిడదవోలులో అదనంగా 8300 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు

**మంత్రి ఆదేశాలతో రైతుల నుండి మిగిలిన ధాన్యాన్ని ప్రభుత్వ ధరకే తీసుకుంటామని హామీ ఇచ్చిన మిల్లర్లు**

**అడిగిన వెంటనే 50 శాతంకు పైగా ధాన్యం కొనుగోలుకు అవకాశమిచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్ కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు



నిడదవోలు నియోజకవర్గంలో అదనంగా మరో 8300 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఉండ్రాజవరం మండలంలో 3800 మెట్రిక్ టన్నులు, నిడదవోలు మండలంలో 3500 మెట్రిక్ టన్నులు, పెరవలి మండలంలో 1000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నట్లు పేర్కొన్నారు. అడిగిన వెంటనే 50 శాతంకు పైగా ధాన్యం కొనుగోలుకు అవకాశమిచ్చిన మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు వివరాలను మంత్రి దుర్గేష్ వెల్లడించారు. నిడదవోలు మండలంలో కోరుమామిడి-1లో 110 మెట్రిక్ టన్నులు, సింగవరంలో 400, తాళ్లపాలెంలో 180, డి.ముప్పవరంలో 200, పందలపర్రులో 400, కోరుపల్లిలో 150, అట్లపాడులో 200, విజ్జేశ్వరంలో 40, సమిశ్రగూడెం-2 లో 715, గోపవరంలో 30, కంసాలిపాలెంలో 200, పురుషోత్తపల్లిలో 80, సమిశ్రగూడెం-1లో 400,మునిపల్లిలో 75, శెట్టిపేటలో 200, రావిమెట్లలో 90, తాడిమళ్ల-2లో 30 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరిస్తున్నామని వివరించారు. పెరవలి మండలంలోని కానూరు-1లో 50, పిట్టల వేమవరంలో 100, నడుపల్లిలో 50, కాపవరంలో 150, మల్లేశ్వరంలో 50, పెరవలి-1లో 220, కానూరు అగ్రహారంలో 180, ముక్కామల-1లో 120, అజ్జరంలో 50, అన్నవరప్పాడులో 30 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఉండ్రాజవరంలో మండలంలోని సత్యవాడలో 400, మోర్తలో 690, పసలపూడిలో 945, కాల్దారిలో 945, పాలంగిలో 60, వడ్లూరులో 140, వెలివెన్నులో 50,తాడిపర్రులో 60, ఉండ్రాజవరంలో 450, దమ్మెనులో 60 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా వెల్లడించారు.గుంటూరు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ ఈ విషయమై అధికారులతో మాట్లాడి రైతన్నలు ఆరుగాలం శ్రమించి పండిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మిగులు ధాన్యం కొనేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు చెప్పిన మంత్రి దుర్గేష్ సత్వరమే చర్యలు తీసుకోవడంపై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. అంతేగాక మంత్రి దుర్గేష్ ఆదేశాలతో నేరుగా మిల్లర్లే ప్రభుత్వ ధరకు రైతుల వద్ద నుండి మిగులు ధాన్యం సేకరించేందేకు సుముఖత వ్యక్తం చేయడంపై యావత్ రైతాంగం మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు

## చారిత్రాత్మకంగా వెయ్యి మంది గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.




వెయ్యి మంది గిరిజన నిరుద్యోగ యువతకు12 ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు కనిపిస్తుండడం చరిత్రాత్మకం జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుట్టాయగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారంఏర్పాటు చేసిన ఉద్యోగ మేళాలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. తొలుత అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, శాసనసభ్యులు చిర్రి బాలరాజు మొక్కలు నాటారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం పర్యటనకు వచ్చినప్పుడు నిర్వాసితులకు ఆర్%ఆ%ఆర్ ప్యాకేజీతో పాటు వారికి విద్యా,ఉద్యోగం అవకాశాలు కల్పించాలని ఆదేశించారన్నారు. ఆ మేరకు.12 మంచి పేరున్న కంపెనీలను తీసుకువచ్చి వెయ్యి మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సాయంత్రం వరకు కంపెనీలు ప్రతినిధులు ఉంటారని ప్రతి ఒక్కరూ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగం పొందాలన్నారు.వచ్చిన ఉద్యోగాన్ని ఒక మంచి అవకాశంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఉద్యోగమేళాలు జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో నిర్వహిస్తున్నామని,ఇది నిరంతర ప్రక్రియ అని యువత సద్వినియోగం చేసుకుని జీవితాన్ని అందంగా మలుచుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టరు సూచించారు. పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలు దశలు వారీగా అమలు చేస్తుందన్నారు. పోలవరం నియోజకవర్గానికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సహాయ సహకారాలు అందిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. చదువుకున్న యువతకు విద్యా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టి, రానున్న నాలుగు ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.12 పేరున్న మంచి కంపెనీలను తీసుకువచ్చి గిరిజన పుత్రులకు వెయ్యి ఉద్యోగాలు కల్పించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు.పట్టణాలు నుండి గ్రామాలు వరకు అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు బాగా అమలు జరుగుతున్నాయని ప్రజలు చాలా ఆనందంగా ఉన్నారని అన్నారు.పోలవరం నియోజకవర్గానికి రహదార్లకు రూ. 57 కోట్లు మంజూరు అయ్యి పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు.వచ్చిన ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. చదువు పూర్తయిన అనంతరం ఉద్యోగాల కోసం వివిధ కంపెనీలు చుట్టూ తిరిగే అవసరం లేకుండా చదువు కున్న కళాశాలల్లోనే జాబ్ మేళాలు నిర్వహించి పలు సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించేలా ఎన్డీఏ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసి సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు.ఈ సువర్ణ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుని దేశానికి,రాష్ట్రానికి, జన్మనిచ్చిన గ్రామానికి మంచి సేవలందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో యం.వి.రమణ, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి యన్.జితేంద్ర బాబు,జిల్లా ప్లేస్మెంటు అధికారి కె.ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కో– ఆర్డినేటర్లు వి.రవిశ్యామ్, ఆర్.ఫణి కుమార్, యస్.సునీల్ కుమార్, కె.రాంబాబు,వి.కిషోర్, డి.రామకృష్ణ నాయుడు,వివిధ కంపెనీల ప్రతినిధులు,వారి టెక్నికల్ బృందం,ప్రజా ప్రతినిధులు, నిరుద్యోగ యువత, కూటమి నాయకులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వన మహోత్సవం

ప్రజా భూమి గండేపల్లి.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన గండేపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొరబాబు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్లాస్టిక్ వినియోగం తగ్గించేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో జి రాజ మనోహర్ ఏవో కే చంద్ర రావు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం-వన మహోత్సవం




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన వన మహోత్సవాన్ని పురస్కరించుకొని ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిపాది ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభా రాజా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వరుపుల సత్యప్రభా రాజా మాట్లాడుతూ అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా 70 వేల మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. తొలిత ఏలేశ్వరం అటవీ శాఖ కార్యాలయం ఎదుట మొక్కలు నాటి బాలాజీ చౌకు వరకు



ప్రజలకు అవగాహన రాలేని ఆమె నిర్ణయించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే స్వచ్ఛ ప్రభుత్వం పాటు ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొని పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మొక్కల పెంపకం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చుని ఆమె తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 800 కోట్ల ప్రజలకు ఆక్సిజన్ అందించాలంటే మొక్కలు ఒక్కటే శరణ్యమన్నారు. ఒక్క నిమిషం పాటు ప్రపంచవ్యాప్తంగా ఆక్సిజన్ లేకపోతే కోట్లాది ప్రజలు మరణించే ప్రమాదం ఉందన్నారు. వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్న మనిషి ఆక్సిజన్ లేకపోతే జీవించడం కష్టమని ఎమ్మెల్యే సత్య ప్రభ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దనాపల్లిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### మొక్కలు నాటినఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి.





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని గౌరవ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన "వన మహోత్సవం " పేరిట కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంను ఏలేశ్వరం మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంనకు ఆయన శ్రీకారం చుట్టారు. గ్రామంలో ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు సమక్షంలోని మొక్కలు నాటారు. అనంతరం వారితో పర్యావరణ పరిరక్షణ మొక్కలు పెంపకం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.వి.సూర్యనారాయణ, ఏపీఓ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ మంగాదేవి, సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, సచివాలయ సిబ్బంది, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఏలేశ్వరం శాఖ గ్రంధాలయం ఆధ్వర్యంలో

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఏలేశ్వరం గ్రంథాలయం లో శాఖ గ్రంథాలయ అధికారి కవికొండల సత్యనారాయణ, ఉపాధ్యాయులు తూమురౌతు.శ్రీనివాసరావు ,మామిడి రాము ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు.. అలాగే విద్యార్థిని విద్యార్థులు ఫ్లకార్డులతో గురువారం ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మొక్కలు పెంచడం యొక్క ప్రాధాన్యతను గురించి వివరించడం జరిగింది. అలాగే పర్యావరణాన్ని కాపాడడం ద్వారా అందరూ ఆరోగ్యంగా ఉండే అవకాశం ఏర్పడుతుందని విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో ఒక మొక్క నైనా నాటాలని చెప్పి సూచించడం జరిగింది.

## ఊపిరి పీల్చాలంటే మొక్కలు పెంచాలి

### సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర



ప్రజా భూమి కిర్లంపూడి

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మన ఇంటి వద్దనే ఇంటిపంట ద్వారా ఆకుకూరలు కూరగాయలు పండించడం వల్ల ఆనందం, ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి జరుగుతుందని, తమ ఇంటి వద్ద నిర్వహిస్తున్న ఇంటిపంట,వర్మి కంపోస్ట్ విధానాలను స్వయంగా చూపిస్తూ వివరించారు. ప్రతి మనిషి రోజుకి 20 వేల నుండి 22 వేల సార్లు ఊపిరి తీసుకుని వదులుతామని మనం తీసుకునే గాలిలో ప్రాణవాయువైన ఆక్సిజన్ ని మొక్కలు ఇస్తాయని,మనం విడుదల చేసే కార్బన్ డయాక్సైడ్ మొక్కలు తీసుకుంటాయని మనిషి లేకపోయినా మొక్క పెరగగలదని, మొక్క లేకపోతే మానవులతోపాటు సకల జీవరాసులకు మనుగడ ఉండదని సూర్యచంద్ర స్పష్టం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున వనమహోత్సవం పేరుతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ ఒక్క రోజులో కోటి మొక్కలు నాటాలని పిలుపునివ్వడం శుభపరిణామం అన్నారు. నాటిన ప్రతి మొక్క వృక్షం అయ్యేవరకు సంరక్షించే విధంగా నాటిన ప్రతి మొక్కకు ఒక కోడ్ నెంబర్ ఇచ్చే విధంగా ప్రతి మూడు నెలలకు ఆ మొక్క స్టేజ్ ఫోటో తో సహా ప్రభుత్వానికి నివేదించే విధంగా ఏర్పాటు చేసినట్లయితే వేల కోట్ల రూపాయలు ఆదాయం ప్రభుత్వం సృష్టించవచ్చుని ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని హరితాంధ్రప్రదేశ్ సాధన అందరి బాధ్యతగా భావించాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు

## వివాహ వేడుకలు పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గుమ్మలదొడ్డి గ్రామంలో ఆడారి శివాజీ గారి అబ్బాయి లోవరాజు వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను నానాజీ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో ఓరుగంటి సాయి, గంట తేజ, బత్తుల ఎస్ బాబు, పిల్ల చంటిబాబు, నాగులపాటి నారాయణ గారు, పండు, శ్రీను, వీరబాబు, రాంబాబు, కృష్ణ ప్రసాద్, వాసు, ఆడారి వీరబాబు, కోట చినసూరిబాబు,మాదారపు వీరబాబు, కాయల మణికంత, గోకేడ ప్రసాద్, గుంటముక్కల చిన్న, రేవూరి శ్రీను, కోలమూరు బుజ్జి, అడ్డూరి పద్మరాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం నగర పంచాయతీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్యప్రభా రాజా ముఖ్య అతిధి గా విచ్చేసి ఏలేశ్వరం నగర పంచాయితీ, మెయిన్ రోడ్డులో "హరితాంధ్రప్రదేశ్" కార్యక్రమము లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మనిషి జీవించడానికి ఆక్సిజన్ ఎంతో అవసరమని అందుకే అందరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కాపాడాలన్నారు . కూటమి ప్రభుత్వంలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు రాష్ట్రమంతా హరిత ఆంధ్రప్రదేశ్ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు . ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ద్యేయంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి వార్డు



కౌన్సిలర్ లు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ ( గోపి )కే వెంకట రమణ , పి శ్రీను ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) కమిషనర్ ఎం.సత్యనారాయణ ఎంపిడిఓ సత్యనారాయణ నగర పంచాయతీ కార్యాలయం స్టాఫ్, వార్డు కార్యదర్శిలు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం



ప్రజాభూమి అమలాపురం

పర్యావరణ పరి రక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా ఆరోగ్యకరమైన ఆనందకరమైన సమాజాన్ని తీర్చిదిద్దవచ్చుని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం అమలాపురంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రమణారావు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఒక మొక్కను నాటే అలవాటు చేసుకోవాలని రమణారావు సూచించారు. కార్యక్రమంలో కంచర్ల జాన్సన్, పందిరి సుబ్బరాజు, గంటా లక్ష్మీప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, విప్పర్తి రమేష్, ముత్తాబత్తుల గణేష్,పరమట రాజేష్,కుంచే అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురి శుభకార్యాలకు హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గురువారం పలువురు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. జగ్గంపేట మండలం రామవరం ఎంపీటీసీ సభ్యులు దొడ్డ శ్రీనుగారి బావమరిది బండారు కృష్ణ వివాహానికి, కిర్లంపూడి మండలం సోమవరం గ్రామానికి చెందిన జ్యోతుల బాబు గారి అబ్బాయి నిశ్చితార్థానికి, గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామానికి చెందిన చీకట్ల రాములయ్య అబ్బాయి పరిశుద్ధ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దీవెనలు





అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు జగ్గంపేట గండేపల్లి కిర్లంపూడి మండలాల నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, నేడు పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని, లేకపోతే భవిష్యత్తు తరాలు అంధకారంలోకి పోతాయని జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రేఖపల్లి గ్రామంలోనీ ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో అటవి కార్యాలయ ఆవరణలో, ఏ ఎస్ డి ఎస్ కార్యాలయ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆకుపచ్చని ఆశయాలతో స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడతానని, పచ్చని చెట్టే ప్రగతికి సోపాన మార్గమని, ప్రకృతిలోని సమతుల స్థితి అవసరాన్ని గుర్తిస్తూ ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుతానని, ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగపరుస్తానని, చెట్ల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుతూ ఒక్కసారి ఉపయోగించి పడవేసే ప్లాస్టిక్ నియంత్రణలో భాగస్వామినవుతానని, జీవన క్షయం చెందే ప్రత్యామ్నాయ వస్తువులు గురించి అవగాహన పెంచుతానని, వనాలను నరకనని, నరకనివ్వనని, విరివిగా మొక్కలు నాటుతానని, మన ఊరూరా, వాడవాడ, ఇంటా బయటా, అన్ని చోట్లా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించి స్వచ్ఛ హరితాంధ్రగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరుపర్యావరణాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి:జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట గ్రామపంచాయతీ సెక్రెటరీ జి శివ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ జగ్గంపేట సత్యవేణి పేటలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పచ్చనం పెంపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అందులో భాగంగా మొక్కలను నాటాలని ఆదేశించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సామూహికంగా పెద్దఎత్తున





మొక్కలు నాటే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని తీసుకొచ్చినప్పుడే మొక్కలు సమృద్ధిగా పెరుగుతాయని వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చుని దీనివల్ల ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం, స్వచ్ఛమైన గాలి నీరు లభిస్తాయని నవీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్-ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పరిమి బాబు, పాండ్రంగి రాంబాబు, రేఖబుల్లి రాజు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవోపీఆర్డి భాస్కర్, కోండ్రోతు శ్రీను, పీల మహేష్, గెద్దాడ సత్యవేణి, ఉపాధి ఏపీఓ, తదితరులు పాల్గొన్నారు.

### మహర్షి జ్యోతిషాలయంలో అమ్మవారి ఆలయం లో చండీయాగం.





ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి జాతీయ రహదారి ఆనుకుని ఉన్న మహర్షి జ్యోతిషాలయం వద్ద అమ్మవారి పీఠంలో శ్రీ రుద్ర సహిత చండీయాగం అతి వైభవంగా నిర్వహించారు. వేద పండితులు దువ్వూరి శేషగిరి శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి నిర్వహించిన జత చండీ పారాయణం రుద్ర హోమం చండీ హోమం తదితర విశేష హోమం పూజలు నిర్వహించారు ఆఖరి రోజు మహా పూర్ణాహుతి ఈ కార్యక్రమం ముగిసింది. వేద పండితులు 11మంది మూడు రోజులపాటు అమ్మవారికి శ్రీ రుద్ర సహిత చండీయాగం అభిషేకాలు విశేష కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆదిత్య యూనివర్సిటీ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్యయూనివర్సిటీ లో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో ది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని ప్రాంగణంలో మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన యూనివర్సిటీ ప్రో.వైస్. ఛాన్స్ లర్లు . డా. ఎస్.రమాశ్రీ, డా. ఆదిరెడ్డి రమేష్, రిజిస్ట్రార్ డా. జి. సురేష్ లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పచ్చని ప్రకృతిని కాపాడుకునే బాధ్యత మనందరిది అని మనం పుట్టింది మొదలు మట్టిలో కలిసే వరకు అనునిత్యం మనం ప్రకృతితో మమేకం అయి ఉంటాం అని మనకు తిండికి,బట్టకు,,నివాసానికి, ఎన్నో అవసరాలకు ప్రకృతి నుండి తీసుకుంటున్నాము అని అటువంటి పర్యావరణాన్ని మన స్వార్థంతో నాశనం చేయడం తగదు అని హితవు పలికారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటి పెంచే విధంగా కృషి చేసి ప్రకృతి పరిరక్షణ కొరకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా. విలాస్ అనిల్ చవాన్,డీన్ స్టూడెంట్స్ అఫైర్స్.డా. డి. కిషోర్,డా. ఎం.వి.రాజేష్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్. బి.రాంబాబు, ఐ.వి.వీరాంజనేయులు, ఎల్. పరిణయశ్రీ, జాతీయ



పర్యావరణ మిత్ర తోటకూర గంగాధర్, ఇంజనీరింగ్,మరియు ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి నందు ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల




ప్రిన్సిపాల్ డా. కె. రవిశంకర్ పాల్గొని మొక్కలు నాటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని వక్తృత్వ,వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. కో.ఆర్డినేటర్ ప్రశాంతి,ఏ. శృతి,వేదప్రియ,వైదేహి తదితరులు పాల్గొన్నారు.

## కామాక్షి పీఠం పీఠాధిపతి కామేశ మహర్షి అస్తమయం

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో కామాక్షి పీఠం పీఠాధిపతి కామేష మహర్షి గురువారం తెల్లవారుజామున 3.30 గంటలకు అస్తమించారు.ఆరు మాసాలుగాస్వల్ప అనారోగ్యంతో బాధపడుతున్నారు. కామాక్షి పీఠాధిపతి పూర్తి పేరు బెహరా ఎర్రం రాజు కామేశ మహర్షి ఎక్కడినుండో విచ్చేసి అమలాపురంలో అనాధ ఆశ్రమం ప్రారంభించారు. వందలాదిమంది అనాధ పిల్లలకు తన ప్రేమ మందిరంలో ఆశ్రయం కల్పించి వారి ఆలనా పాలన చూసిన మహనీయుడు కామేశ మహర్షి. ఆయన ఆశ్రమంలో ఎందరినో విద్యావంతులను చేసి ఆదర్శ వివాహాలు జరిపారు. ఆయన మృతి వార్త తెలియగానే పలువురు ప్రముఖులు విచ్చేసి ఆయన పార్థివదేహానికి పూలమాల లు వేసి నివాళులర్పించి ప్రగాడ సానుభూతిని తెలియ జేసారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

### ఎంపీడీవో రాంబాబు నేతలు, అధికారులతో ప్రతిజ్ఞ

ప్రజాభూమి,కాజులూరు



ప్రపంచ పర్యావరణదినోత్సవం సందర్భంగా కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా మొక్కలునాటే కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం, మండల పరిషత్ అధ్యక్షురాలు మాత భారతి హాజరై స్థానిక కూటమి శ్రేణులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పలుచోట్ల విరివిగా మొక్కలు నాటారు .ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన ఆందరి బాధ్యత అని ప్లాస్టిక్‌వాడకాన్ని నియంత్రించి, విరివిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చేసి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు ఈసందర్భంగా హాజరైన ప్రతీ ఒక్కరుకీ పర్యావరణ పరిరక్షణ బాధ్యత గురించి తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, యాళ్ళ కృష్ణారావు,యాళ్ళ వెంకటరమణ,పెంకే సాంబశివరావు,మండల విద్యాధికారి దేవిడ్ , వెంకటలక్ష్మి కాజులూరు మండలం పరిసర గ్రామాల నుండి హాజరైన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

### బందనపూడి సర్పంచ్ తిరుమల వేణి

ప్రజాభూమి,కాజులూరు.



పర్యావరణ పరిరక్షణ మన ఆంధ్ర బాధ్యత అని దీనిని ప్రతి ఒక్కరు ఒక ఉద్యమంలా స్ఫూర్తితో చేపట్టి మొక్కలు నాటాలని బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ గ్రామ ప్రజలకు సూచించారు . ఈ మేరకు గురువారం పర్యావరణదినోత్సవం పురస్కరిం చుకుని బండనపూడి గ్రామంలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాము.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమల వేణి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంఅని ఆమే పేర్కొన్నారు.అలాగే గ్రామంలో విరివిగా మరిన్ని చెట్లు నాటటం, శుభ్రత పాటించటం, ప్రకృతిని కాపాడటం గురించి ప్రజలకు వివరించారు.మన గ్రామం – మన బాధ్యతపర్యావరణ పరిరక్షణ మనందరి కర్తవ్యంఅనే నినాదంతో ముందుకి సాగాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు సూచించారు.అలాగే గ్రామంలో పలుచోట్ల సర్పంచ్ తిరుమలవేణి ఆధ్వర్యంలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజానిధులు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాభూమి,కాజులూరు.

కాజులూరు మండల పరిధిలో శుక్రవారం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎన్.ఉదయభాస్కర్ ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.ఈమేరకు ఆయన గురువారం విషయం తెలిపారు.శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం”ల వరకు 33/11 కేవి ఇంజరం సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కేవీ కొలంక ఫీడర్ లో గల కోలంక,చలివేంద్రపాడు నామవానిపాలెం, పొలమూరుపాడు , 11కేవీ కోలంక ఇండస్ట్రీయల్ ఫీడర్ పరిధిలో గల ,కోలంక నామావానిపాలెం, ఉప్పుమిల్లి , ఏరియాల్లో ఆక్వా ,ఇండస్ట్రీయల్ సర్వీస్ లకు లైన్లు మరమ్మతులు తోపాటు ట్రీ ట్రిమ్మింగ్ సప్లై నిలిపివేస్తారని కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని ఏఇ ఈసంధర్బంగా కోరారు .

## విద్యుత్ సరఫరా నిలిపివేత.

ప్రజాభూమి,రామచంద్రపురం.

విద్యుత్ మరమ్మత్తుల్లో భాగంగా రామచంద్రపురం ఏరియాలో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఎలక్ట్రికల్ ఏఈ రత్నాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం విషయాన్ని తెలిపారు. శుక్రవారం ఉదయం 08.00 నుండి మధ్యాహ్నం 13.00 వరకు 132 కెవి హెచ్ హెచ్ ఎస్ రామచంద్రపురం నుండి కొత్తపేట ,ముమ్మడివరం 132/33 కేవి విద్యుత్ ఉపకేంద్రము 132 కేవి డబల్ సర్క్యూట్ లో వున్న పాడై పోయిన టవర్లు తొలగించి కొత్త టవర్ ఏర్పరుచుటకు 33 /11 కేవి మరియు11 కె.వి /ఎల్టీ లైను క్రాసింగ్ వుండటము వలన రామచంద్రపురం సెక్షన్ లో 11 కె.వి ముచ్చుమిల్లి ఫీడర్ మీద శాంతినగర్ జల్లి పేట గ్యాస్ కంపెనీ ఆపోజిట్ పెద్దవంతన్న వార్డుల్లో విద్యుత్ సరఫరా కు అంతరాయం కలుగునని రత్నాల రావు తెలియజేసారు. విషయం గ్రహించి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన ఈసంధర్భంగా కోరారు.

## హాసన్ బాధలో సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో 3వేల మొక్కలు పంపిణీ....!

### కుటుంబానికి 5 మొక్కలు చొప్పున పంపిణీ.గ్రామంలో పర్యావరణ పరిరక్షణ పై భారీ ర్యాలీ.

ప్రజా భూమి,రామచంద్రపురం.

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం మండలం హసన్ బాధ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ శనాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.సమావేశానికి విచ్చేసిన గ్రామస్థులచే సర్పంచ్ ప్రతిజ్ఞ చేయించారు.ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుంచి గ్రామానికి ప్రత్యేకంగా తెప్పించిన 3000,మొక్కలను ప్రతి కుటుంబానికి నిమ్మ, ఉసిరి జామ,సీతాఫలం,మునగ, టేకు వంటి మొక్కలను 5 చొప్పున పంపిణీ చేయటం జరిగింది.గ్రామంలో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటడం జరిగింది,అనంతరం ఉపాధి హామీ వేతనదారులతో యోగ ఉపయోగాలు పై అవగాహన కల్పించారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారా పర్యావరణం పర్యవేక్షించవచ్చుని ప్రతి కుటుంబం ఇంటి వద్ద చెట్ల పెంచాలని ప్రజలందరికీ పిలుపునిచ్చారు, పంచాయతీ కార్యదర్శి కాశీ రాకేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం తమ ఆధార్ గాని రేషన్ కార్డు గాని తీసుకువచ్చి మొక్కలు తీసుకోవచ్చుని,గ్రామానికి ప్రత్యేకంగా 3000 మొక్కలు తెప్పించడానికి సర్పంచ్ చేసిన కృషిని వివరించగా సచివాలయ,పంచాయతీ, రెవిన్యూ సిబ్బంది వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావును ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గొళ్ళ పళ్ళపద్మరాజు,చోడిశెట్టి పాండురంగారావు,విద్యా కమిటీ ఛైర్మన్ జాన మల్లిబాబు,గ్రామస్థులు పాల్గొన్నారు.





## డీఎస్సీ పరీక్షలకు పగడ్బంది ఏర్పాట్లు :జాయింట్ కలెక్టర్ టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రేపటినుండి అనగా శుక్రవారం నుండి ప్రారంభమవుతున్న డి ఎస్సీ పరీక్షలప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి తెలిపారుగురువారం ఆమే పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహిస్తారన్నారు. అమలాపురం రూరల్ మండలం బట్లపాలెంలోని బివిసి ఇంజనీరింగ్ కళాశాల కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షాలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలైన అమలాపురం రూరల్ మండలం బట్లపాలెంలోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల, కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామం లోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ జిల్లా ఎస్పీ బి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఆయా కళాశాలలో సమావేశం నిర్వహించి లైన్ డిపార్ట్మెంట్ల అధికారులకు, కళాశాల యాజమాన్యాలకు తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు

ఆన్లైన్ పద్ధతిలో డీఎస్సీ పరీక్షలు ను నిర్వహించనున్నామన్నారు.ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్ల లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజీలో ఒక్కో సెషన్ కి 160 మంది చొప్పున, బివిసి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఒక్కో సెషన్ కి 170 మంది చొప్పున పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎంఈఓ స్థాయి అధికారిని డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా నియమించి హాల్ టికెట్స్, నామినల్ రోల్స్ లలో చిన్న తప్పిదాలు ఉంటే సరైన గుర్తింపు కార్డుతో పరీక్షలకు అనుమతించి.. అనంతరం సరిచేసిన తప్పులను నివేదిక రూపంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కు నివేదించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇద్దరు డిప్యూటీ ఈవో స్థాయి అధికారులతో నియమించిన ఫ్లయింగ్ స్క్వాడ్లు పరీక్షల నిర్వహణను పర్యవేక్షిం చాలన్నారు. దివ్యాంగ అభ్యర్థులకు వారి అభ్యర్థన మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎంపిక చేసిన సహాయకులను (స్క్రైబ్)లను అనుమతిస్తారన్నారు.పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేకంగా టాయిలెట్లు, వాష్ రూమ్లు ఏర్పాటు చేసేలా యాజమాన్యం చర్య తీసుకోవాలన్నారు.పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు కనీసం ఒక గంట ముందు చేరుకోవాలని సూచించారు. అమలాపురం కలెక్టరేట్లో ఉదయం 7.30 నుంచి సాయంత్రం 8 గంటల వరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సమస్యలను పరిష్కరించడానికి అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్(ఫోన్ నెంబర్ :9866387500) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ బి కృష్ణ రావు మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి మెగా డీఎస్సీ దస్త్రంపై తొలి సంతకం చేసిన నేపథ్యంలో డీఎస్సీ పరీక్షలను పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నారు. పరీక్షలు నిర్వహిస్తున్న రోజుల్లో పరీక్షా కేంద్రాలలో సబ్ ఇన్స్పెక్టర్లు ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ బి ఆర్ వి పి ప్రసాద్ అమలాపురం ఆర్డీవో కే మాధవి, డిఇఓ షేక్ సలీం భాష, సమగ్ర శిక్ష స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మమ్మీ, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర, డిపిఓ శాంత లక్ష్మి, బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల చైర్ పర్సన్ బి కృష్ణ సతీష్, ప్రిన్సిపల్ టీవీజ రామారావు, ఎగ్జామినేషన్ చీఫ్ సూపరిండెండెంట్ అడబాల కుమార్, శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్ కరస్పాండెంట్ డివిఎన్ఎస్ వర్మ, ప్రిన్సిపల్ రత్నం రాజు ఎగ్జామినేషన్ చీఫ్ సూపర్డెంట్ ఎం కృష్ణంరాజు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం:వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ

**పర్యావరణహితంగా నన్నయ వర్సిటీ ప్రోగ్రామ్స్**

**జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

**నన్నయలో ఘనంగా వన మహోత్సవం**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రకృతిపై మనకు ఎంత హక్కు ఉందో దానిని పరిరక్షించాల్సిన బాధ్యత కూడా అంతకు మించి ఉందని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఘనంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, కలెక్టర్ పి. ప్రశాంతి హాజరై విశ్వవిద్యాలయ చాళుక్య ద్వారం వద్ద మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అందరూ కాలుష్యానికి దూరంగా పర్యావరణానికి దగ్గరగా జీవించాలని అన్నారు. పర్యావరణ దినోత్సవ ముఖ్య ఉద్దేశాలను వివరించారు. మన అభివృద్ధి పర్యావరణానికి ఆటంకంగా మారకూడదన్నారు. విద్యార్థులు కాలుష్య నియంత్రనకు పూనుకోవాలని, తద్వారా భవిష్యత్ తరాలకు మంచి జీవితాలను అందించగలమన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పచ్చని ప్రకృతి ఒడిలో ఉండటం ఎంతో ఆనందంగా ఉందని, ప్రకృతి వాతారవణాన్ని మరింత పెంపొందించాలన్నారు. విశ్వవిద్యాలయంలో రెండు వేలకు పైగా మొక్కలకు జియో ట్యాగ్ చేసి పరిరక్షిస్తున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఎప్పుడు వచ్చిన సొంత ప్రదేశానికి వచ్చిన అనుభూతి కలుగుతుందన్నారు. పర్యావరణహితంగా విశ్వవిద్యాలయంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అలాగే ప్రభుత్వం సంకల్పించే కార్యక్రమాలను నిర్వహించడంలో, వినూత్నంగా ప్రోగ్రామ్స్ చేయడంలో వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ ముందంజలో ఉంటారని చెప్పారు. విశ్వవిద్యాలయంలో తక్కువ స్థలంలోనే ఎక్కువ పచ్చదనాన్నికి ఎంతో ఉపయుక్తంగా “అకిరా మియావాకి” విధానంలో మొక్కలు పెంచే విధంగా ప్రయత్నం చేద్దామని చెప్పారు. విశ్వవిద్యాలయంలో కొంత భూమిని కేటాయిస్తే ఎన్.ఆర్.జి.ఎస్. క్రింద పూర్తి సహాయ సహకారాలు అందించి అభివృద్ధి చేద్దామని తెలియజేశారు. తరువాత పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేసి, అతిథులను సన్మానించి అభినందించారు. అనంతరం యూనివర్సిటీ మెయిన్ గేట్ నుండి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్, పరీక్ష విభాగం, లైబ్రరీ సిబ్బంది టబెబుయా రోసియా మొక్కలు నాటారు. అలాగే ఎడ్యుకేషన్, సిడిసి, అడ్మిషన్స్ సిబ్బంది కన్వెన్షన్ సెంటర్ వద్ద మొక్కలు నాటారు. సైన్స్ కాలేజ్ సిబ్బంది సైన్స్ కాలేజ్ ఆవరణంలో, ఇంజనీరింగ్ కాలేజ్ సిబ్బంది బాయ్స్ హాస్టల్ సమీపంలో రోడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎం.ఆర్.వో. దేవి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఎ.ఎస్.ఆర్.మూర్తి మరియు విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యం

**మొక్కలు నాటిన కూటమి నాయకులు , మున్సిపల్ అధికారులు.**

ప్రజాభూమి,రామచంద్రపురం.



పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆనందకరమైన సమాజాన్ని సాధించవచ్చుని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని రామచంద్రపురం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్థానిక 4, 23 వార్డులో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రకృతికి మానవునికి అవినాభావ సంబంధం ఉందని, పర్యావరణం పాడు చేస్తే మానవ వినాశనం తప్పదని హెచ్చరించారు. నానాటికి పెరుగుతున్న జనాభా, సిమెంట్, తారురోడ్ల నిర్మాణం, పంట పొలాలను ఇళ్ల స్థలాలుగా మార్చడం తదితర వాటి వల్ల చెట్లను నరికివేసి భూతాపం పెంచుతున్నారన్నారు. మానవ వినాశనానికి గురైన పర్యావరణాన్ని, ప్రకృతిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని సూచించారు. చెట్లను నరకడం, పంట పొలాలను నాశనం చేయడం వంటి చర్యలు చేయకూడదన్నారు. నేటి తరానికి, పిల్లలకు పర్యావరణం పై అవగాహన కల్పించి మొక్కలను నాటి వాటిని సంరక్షించేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు రామచంద్రపురం నియోజకవర్గంలో పలుచోట్ల పార్కులు ఏర్పాటు చేసి పర్యావరణం పరిరక్షించేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తగు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది:రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్.

ప్రజాభూమి,రామచంద్రపురం .





పర్యావరణాన్ని సంర క్షించుకోవలసిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి పైన ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం స్థానిక గురుకుల పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని మంత్రి సుభాష్ కోటమే నేతలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, దాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యమ న్నారు ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేక ఇతివృత్తంతో పర్యావర ణానికి సంబం ధించిన వివిధ సమస్య లపై దృష్టి సారిస్తుంద న్నారు.మొక్కలు నాటి చెట్లు పెంపకం ద్వారా మానవాళి మనుగడ సాధ్యమని, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంద న్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనం పెంపుదలకు కట్టుబడి ఉన్నామంటూ ప్రతిజ్ఞ చేయించారు, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఇంటి నుంచే ప్రారంభం కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి అందరూ దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పచ్చని చెట్టుతోనే మానవాళి మనుగడ సాధ్యమని స్పష్టంచేశారు. పచ్చద నాన్ని గణనీయంగా పెంచి హరితాంధ్రప్రదేశ్ ఆవిష్కరణకు, పర్యా వరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రామచంద్రపురం పురపాలక సంఘాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాల న్నారు. చెట్లే ప్రతి జీవకోటికి ప్రాణా ధారమన్నారు భవిష్యత్తు తరాలకు ఏమైనా ఇవ్వాలనుకుంటే చెట్లు నాటడం కన్నా మించిన కానుక లేదన్నారు. ప్రతిఒక్కరు రెండేసి మొక్కలు నాటాలన్నారు ఆర్డీవో దేవర కొండ అఖిల మాట్లా డుతూ పర్యావ రణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని, విద్యార్థులు హరిత దూతలుగా మారాలని పిలుపు నిచ్చారు. పర్యావరణ సంరక్షణలో విద్యార్థుల పాత్రను వివరించారు. విద్యార్థులకు స్థానిక పర్యావరణ సమస్యలపై స్పందించేలా ఉత్సాహం కలిగించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు పర్యావరణ అనురక్తిని నిబద్ధతగా కొనసాగించాలన్నారుకాలుష్యం కోరల నుండి జాతిని రక్షించేందుకు పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. పర్యా వరణహితమైన జీవన శైలి అలవర్చుకుంటేనే భూగోళంపై మానవాళి జీవన మనుగడ సాధ్య మన్నారు. భూతాపంతో రుతువులు గతితప్ప డంతో జీవవైవిధ్యం దెబ్బ తినడం జరుగుతుంద న్నారు. ఫలితంగా అంతు చిక్కని వ్యాధులు మానవాళిని పడగనీడలా వెంటాడుతున్నాయన్నారు. ఇంధన మోటారు వాహనాల వినియోగాన్ని పర్యా వరణహితమైన వాహ నాలను వినియోగించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధా న్యత ఇవ్వాలన్నారు. సహజ వనరులను కొల్లగట్టడాన్ని నివారించ గలిగితేనే భవితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించగలమన్నారు. ప్రధానంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని నిర్మూలించాలన్నారు. సర్పంచ్ కొత్తపల్లి అరుణ గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస రావుజిల్లా అటవీ శాఖ అధికారిప్రసాదరావు ఎండీపీవోపద్మజ్యోతి జై ఇ ఈశ్వరరావుడిప్యూటీ తాసిల్దార్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెట్లు నాటుతున్న మండల ప్రజా ప్రతినిధులు

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, కస్తూర్బా గాంధీ పాఠశాల ఆవరణలో వంద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ,ఎంపీపి వీరనారాయణ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పోలీరెడ్డి, ఎస్ ఆర్ శ్రీనివాసులరెడ్డి, ఎంపిడిఓ వెంగమునిరెడ్డి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ అనూష, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్ రావు, పూజ శివయ్య, సాంబశివారెడ్డి, సచివాలయ మరియు వెలుగు సిబ్బంది,మల్లేపల్లి సర్పంచ్ భర్త చిలమల నారాయణ యాదవ్, మేకల సుధాకర్ యాదవ్, పూజ శివ యాదవ్, మండల ప్రజా పరిషత్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం..పర్యావరణాన్ని కాపాడుకుందాం

ప్రజాభూమి, పులివెందుల



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకునేందుకు నడుం బిగించాలని పచ్చని చెట్లు ప్రగతికి సోపానం అని స్టేట్ హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ బాషా, టీ. ఎన్.టి. యు.సి. అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.వి.ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాముడు లు అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని వారు స్థానిక ఆర్.టి.ఓ.కార్యాలయ ఆవరణం లో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్వచ్ఛమై న గాలి అందించడం మన అందరి బాధ్యతని వారన్నారు .స్వచ్ఛ మైన,ఆహ్లాదరకమైన వాతావ రణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవా ల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నా రు.నేటి మొక్కలే వృక్షాలై భావితరాలకు బాసట గా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి ముందు కాని, కాంపౌండ్ లో కానీ ఒక మొక్కను నాటుకోవా లన్నారు.ఈ కార్యక్రమం లో పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట ప్రాథమిక వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ కుటుంబాన్ని గురువారం రామ తులశమ్మ ఆసుపత్రి ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ రవీంద్ర నాథ్ రెడ్డి పరామర్శించారు . ఈ మధ్య కాలంలో సురేష్ కుమార్తె చిన్నారి నేసే మౌనిక ఆకస్మిక మరణం చెందడం ఆమె నేత్రాలు దానం చేయడం జరిగింది. చిన్నారి మృతి పట్ల డాక్టర్ రవీంద్ర నాథ్ రెడ్డి సంతాపం తెలిపి సురేష్ కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం గా ఉండాలని ఓదార్చారు. పుట్టెడు దుఃఖం లోనూ మరణించిన వెంటనే స్పందించి నేత్రదానం చేయ డం అభినందనీయం అని అభినందనలు తెలిపా రు. ఈ కార్యక్రమం లో నల్లపురెడ్డి పల్లి ప్రాథమిక వైద్యశాల ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు పాల్గొన్నారు.

# పర్యావరణం కోసం మొక్కలను నాటాలి

ప్రజాభూమి, వేంపల్లె



పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద మొక్కలను నాటాలని ఎపిఓ పార్వతి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయాల వద్ద పంచాయితీ కార్యదర్శులు, వేంపల్లెలోని ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద ఎపిఓ పార్వతి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువగా మొక్కలు నాటడం వలన కాలుష్యం కూడా లేకుండా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. పెద్ద పెద్ద చెట్లు ఉంటే వర్షాలు కూడా సకాలంలో కురుస్తాయన్నారు. కాబట్టి మొక్కలను ప్రతి ఇంటి వద్ద నాటి కాలుష్యం లేకుండా చేయాలన్నారు. ప్రతి ఇంటి వద్ద పచ్చదనం అనేది ఉంటే ఆహ్లాద కరమైన వాతావరణం ఉండడం వలన ప్రజలకు ఎలాంటి వ్యాధులు కూడా సోకవు అన్నారు. గతంలో పల్లెల్లో పచ్చదనంగా ఉండేవని ప్రస్తుతం ఆ పచ్చదనం అనేది గ్రామీణ ప్రాంతాల్లో కూడా కనపడడం లేదన్నారు. పచ్చదనం అనేది లేకపోవడంతో వేసవికాలంలో వడగాల్పులనేవి కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు. పర్యావరణాన్ని రక్షించి భవిష్యత్ తరాలకు కాపాడేందుకు మొక్కలను నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో గంగిరెడ్డి, ఉపాధి హామీ పథకం, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంచుకొంటే ఉజ్వల భవిష్యత్తు

ప్రజాభూమి, వేంపల్లె



ప్రస్తుత పరిస్థితుల్లో కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంచుకొంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రిటైర్డ్ ప్రిన్సిపాల్ నర్సింహులు తెలిపారు. గురువారం స్థానిక కడప రోడ్డులోని జ్యోతి కంప్యూటర్ సెంటర్ లో కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకా డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం నామమాత్రపు రుసుముతో వేసవి సెలవుల్లో కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. కవి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ సహకారంతో 40 మంది విద్యార్థులు కంప్యూటర్ లో శిక్షణ పొందడం జరిగిందని జ్యోతి కంప్యూటర్ సెంటర్ కరస్పాండెంట్ జ్యోతి తెలిపారు. పేద విద్యార్థులకు నామమాత్రపు రుసుంతో జ్యోతి కంప్యూటర్ సెంటర్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కంప్యూటర్ యుగంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం అనేది ఉండాలనే ఉద్దేశంతో సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం కంప్యూటర్ శిక్షణను దిగ్విజయంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎన్ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర, కవి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ కరస్పాండెంట్ కవి వర ప్రసాద్, కంప్యూటర్ ఉపాధ్యాయుడు పఠాన్ అలీఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనదారులకు లైసెన్సులు తప్పనిసరి

ప్రజాభూమి పులివెందుల టౌన్



వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని ఎస్సై నారాయణ అన్నారు గురువారం ఆయన పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, పార్నపల్లి రోడ్ పూలంగళ్ సర్కిల్ తదితర ప్రాంతాలలో వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా లైసెన్సులు, వాహన పత్రాలు, త్రిబుల్ రైడింగ్ లేనివారికి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి జరిమానాలు విధించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లైసెన్సులు కలిగి ఉండాలని అలాగే ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, అలా ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా జరిమానాలతో పాటు కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో పోలీసులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో సుపరిపాలన అందిస్తున్న సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక పట్టణంలోని వీర మహిళలు వారి ఇళ్ల ముందు ముగ్గులు వేసి అలంకరించుకున్నారు. అంతే కాకుండా పార్టీ సభ్యులు క్యాండిల్స్ వెలిగించి ప్రభుత్వానికి మద్దతు గా నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు "సుపరిపాలన మొదలై ఏడాది" అనే కార్యక్రమం చేపట్టాలని జనసేన పార్టీ శ్రేణులను ఆదేశించారని చెప్పారు. దీంతో బుధవారం రంగవల్లులతో మన ముంగిళ్ళను అలంకరించి, సాయంత్రం దీపాలు వెలిగించి సంక్రాంతి, దీపావళి కలబోసిన వేడుక చేసుకుందామని అయన అన్నారు. అరాచక పాలన అంతమై ఏడాది పాలన పూర్తి అయ్యిందని గత పాలన వల్ల గాడి తప్పిన రాష్ట్రానికి విముక్తి లభించిందని రవిశంకర్ తెలిపారు. ముందు గా బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన కార్యకర్తలకు, అభిమానులకు మిఠాయిలు, పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి జర్నలిస్ట్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేత కడప

ప్రజాభూమి, పులివెందుల



గుంటూరు కేంద్రంగా జూన్ 2 వతేది నుంచి 4వ తేది వరకు జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన అమరావతి జర్నలిస్ట్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేతగా కడప జిల్లా విజయం సాధించింది. లీగ్ మ్యాచ్ లో నెల్లూరు పైన 29 పరుగుల తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్ లో విజయనగరం మీద 118 పరుగు లు తో ,సెమీఫైనల్ లో శ్రీకాకుళం పై 38 పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్ కు దూసుకెళ్లింది. ఫైనల్ మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్ కి దిగిన కడప జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 169/4 పరుగులు సాధించగా చిత్తూరు జట్టు 16 ఓవర్లు ముగిసే సరికి 135/6 పరుగులు సాధించడంతో కడప జట్టు చిత్తూరు జట్టుపై 34 రెండు తేడాలతో విజయం సాధించి రాష్ట్రస్థాయి టోర్నీని సాధించింది. కడప జట్టు అది నుంచి సమిష్టిగా రాణిస్తూ ప్రత్యర్థి జట్టుపై విజయం సాధిస్తూ అమరావతి జర్నలిస్ట్ కప్ ను కడప జట్టు కైవసం చేసుకుంది. విజేత కడప జట్టు సభ్యులు బి.రామసుబ్బారెడ్డి కెప్టెన్ (నేటి దినపత్రిక సూర్య బ్యూరో), భాస్కర్ రెడ్డి వైస్ కెప్టెన్(ప్రజాశక్తి), సురేంద్ర యాదవ్(10 టివి స్టాఫ్ రిపోర్టర్) జి.వి.రమణారెడ్డి (వార్త),శేషు(పబ్లిక్ టుడే),మధు (నేటి దిన పత్రిక సూర్య),మాధవ్ రెడ్డి(సాక్షి), ఓబులేష్ (ఐ న్యూస్),జయ ప్రసాద్ (సాక్షి), అరుణ్ కుమార్(మన జన ప్రగతి),షరీఫ్ పటాన్(బి ఆర్ కే న్యూస్),సురేష్(టీవీ 9),శ్రీనాథ్ రెడ్డి(కే టి వి ఎండి). విజేతలు అయిన కడప జట్టుకి రన్నరప్ అయిన చిత్తూరు జట్టులకు జేసాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

### - సీఐ. నరసింహులు

ప్రజాభూమి, వేంపల్లె



ప్రజలందరూ కలిసి మెలిసి శాంతియుతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని సీఐ. నరసింహులు తెలిపారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్ లో వివిధ మతాల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. నిబంధనల మేరకు పోలీసులకు సహకరించాలని అన్నారు. ఏమైనా సమస్యలుంటే డయల్ 100 కి గాని, స్థానిక పోలీసులకు గాని తెలియంజేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తును పటిష్టం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రంగారావు, తిరుపాల్ నాయక్ తో పాటు పోలీసు సిబ్బంది మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు తల్లి పేరుతో ఒక మొక్క నాటి సంరక్షించాలని అన్నారు. ఎక్కువ సంఖ్యలో మొక్కలు నాటడం వల్ల పర్యావరణం సమతుల్యం గా ఉండి విరివిగా వర్షాలు కురుస్తాయని తద్వారా ఆహార కొరత ఏర్పడదని చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్ర రెడ్డి, లక్ష్మీరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుస్మా, మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, రంగారెడ్డి, ప్రసాద్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, జనసేన నాయకులు డాక్టర్ హరీష్, జీవీ రమణ, మల్లికార్జున, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్దీ శివకృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రవి యాదవ్, ప్రసాద్ వెంకటేష్, చరణ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు ప్రతిరూపం జగన్ రెడ్డి-అరాచక పాలనకు చరమగీతం పాడిన ప్రజలు

### -కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం
### -టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్




వెన్నుపోటుకు పేటెంట్ వైసీపీ అని, అందుకు ప్రతిరూపం మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అంటూ టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప విమర్శించారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో టిడిపి నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవీ అనిల్ కుమార్ లు మాట్లాడారు. తన ఎదుగుదలకు కారణమైన కాంగ్రెస్ పార్టీని, తన భుజాన ఎత్తుకు పెంచిన బాబాయిని వెన్నుపోటు పొడిచి, గొడ్డలి పోట్లకు గురిచేసి హత్యచేసి, ఆస్తి కోసం తల్లి, చెల్లికి వెన్నుపోటు పొడిచిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అంటూ మండిపడ్డారు. ఏడాది ప్రజారంజకంగా పాలించిన కూటమి ప్రభుత్వంపై కక్ష సాధింపుకే వెన్నుపోటు దినంగా ప్రకటించిన జగన్ రెడ్డి తన రాజకీయానికి సమాధి కట్టి ఏడాదైన సందర్భంగా వైసీపీ వర్ధంతిదినంగా జరుపుకోవాల్సిందని ఎద్దేవా చేశారు. గత ఐదు ఏళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి ప్రజాధనాన్ని యదేచ్ఛగా లూటీ చేశారని విమర్శించారు. ప్రజా సమస్యలను అధికార పక్షానికి ఎప్పటికప్పుడు తెలియజేసిన వైకాపా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ కే పరిమితమయ్యారన్నారు. అన్ని విభాగాల్లోనూ వేలకోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైకాపా నాయకులకు మతిభ్రమించి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజల్లో ఉనికి చాటుకునేందుకు ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని, అయితే ప్రజలు వాడిన నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

ఇప్పటికైనా గత వైసిపి పాలనలో చేసిన అరాచకాలు మానుకొని, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, రామాంజినమ్మ, శ్రీదేవి, అమర్నాథ్, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం టిడిపి పట్టణ కన్వీనర్ గా వెంకటేష్ -మండలాలకు కన్వీనర్లు, కోఆర్డినేటర్ల నియామకం

### -అభినందించిన చైర్మన్, నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం నియోజక వర్గంలో పట్టణంతో పాటు మండల కన్వీనర్లను గురువారం టిడిపి పొలిటికల్ కోఆర్డి నేటర్ శ్రీనివాసరావు బాలయ్య నివాసంలో ప్రకటించారు. బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణ టిడిపి కన్వీనర్ గా ఎం.వెంకటేశులు, కోఆర్డినేటర్ గా కౌన్సిలర్ రాఘవేంద్ర, రూరల్ కన్వీనర్ గా హెచ్.ఎన్. రాము, కోఆర్డినేటర్ గా పూలకుంట సర్పంచ్ మంజునాథ్, లేపాక్షి మండల్ కన్వీనర్ గా అభి, కోఆర్డినేటర్ గా ఈ. జయప్ప, చిలమత్తూరు మండల కన్వీ నర్ గా శ్రీనివాసులు, కోఆర్డినేటర్ గా రంగారెడ్డి లను నియమించినట్లు వివరించారు. ఈ సందర్భంగా గత కొన్ని ఏళ్ల పాటు పార్టీకి చేసిన సేవలను గుర్తించి తమను కన్వీనర్లుగా నియమించడం చాలా సంతోషమని, ఇందుకు సహాయ, సహకారాలు అందించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు కన్వీనర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా ప్రెస్ క్లబ్ లో నూతనంగా ఎంపికైన టిడిపి కన్వీనర్లకు పార్టీ జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, రామాంజినమ్మ, శ్రీదేవి, అమర్నాథ్, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు ఏడాది పూర్తి - పీడ విరుగుడై ఏడాది జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి గౌ.కొణిదెల పవన్ కళ్యాణ్ లుపు మేరకు జనసేన జిల్లా అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ ఏజెన్సీ చైర్మన్ శ్రీ షేక్ రియాజ్ సూచన మేరకు ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం నందు సుపరిపాలన కు ఏడాది పూర్తి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్. వీర మహిళలు పాల్గొని ముగ్గులు వేసి టపాసులు కాల్చి సంక్రాంతి పండుగ దీపావళి పండుగ సంబరాలు చేసినారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేరూరి రమేష్, బి. కొండల్ ప్రజాపతి, షేక్ హుస్సేన్,డి. కాశిం, దుమ్మని చందు ,అంగం సతీష్, షేక్ మస్తాన్, డి హసన్ మరియు వీర మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన వాసవి విజన్ క్లబ్ సభ్యులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం వాసవి విజన్ వారు పర్యావరణ దినోత్సవము సందర్భముగా, ప్రెసిడెంట్, సెక్రటరి, ట్రెజరర్ మరియు బేబీ బొంతల హర్షితల ద్వారా జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ లో మొక్కలు నాటడము జరిగినది,ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు, సెక్రటరి: మోట పోతుల కిషోర్ బాబు, ట్రెజరర్: దారా సుబ్బారావు, రీజియన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్: దేసు వెంకట ప్రసాదరావు,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు: గుర్రం రామారావు, బేబీ బొంతల హర్షిత,బొంతల హరికృష్ణ మరి కొంతమంది ప్రముఖులు పాల్గొనడమైనది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధరేశ్వరి ఆదేశాల మేరకు ఈరోజు మార్కెట్ యార్డు సమీపంలో మొక్కలు మరియు పేదలకు చీరలు పంపిణీ చేసిన భారతీయ జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని మరియు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కళ్ళు ఒక చెట్టు నాడాలని అప్పుడే మానవాళికి మనుగడ సాధించగలరని ఆయన అన్నారుఅనంతరం మొక్కలు సుమారు ఒక 100 మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు కన్వీనర్ గొల్ల సతీష్ కుమార్ పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తొండవాడ గ్రామంలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం..!

ప్రజాభూమి, చంద్రగిరి:



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చంద్రగిరి మండలంలోని తొండవాడ గ్రామంలో కూటమి నాయకులు మరియు సెక్రటరీ, వీఆర్వో గ్రామ సచివాలయం సిబ్బంది చేతుల మీదుగా వేప,నేరేడు కానుగ చెట్లను నాటి మట్టి వేసి నీరు పోశారు.అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ మా చేతుల మీదుగా చెట్లు మొక్కలు నాటడంచాలా సంతోషంగా ఆనందంగా ఉందన్నారు ప్రతి ఒక్కరు వారి వారి ఇండ్ల ఆవరణంలో కానీ ఇంటి వెనకాల భాగం ఖాళీ స్థలాల్లో గాని,నేరేడు చెట్లు ,ఉసిరికాయ చెట్లు, జామ చెట్లు, సీతాఫలం చెట్లు, వివిధ రకాల చెట్ల మొక్కలను ప్రతి ఒక్కరు నాటి పెంచాలంటూ నాయకులు కోరారు.అలాగే చెట్లను నాటడమే కాదు, వాటి పర్యవేక్షణ పై కూడా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని కూటమి నాయకులు అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం చెట్లు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నదంటూ కూటమి నాయుకులు అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఉమాపతి రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, భాస్కర్ రెడ్డి, యువ నాయకుడు బొందు మహేశ్ రెడ్డి, కోటి రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ అయ్యప్ప, జనసేన సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి, శేషగిరి, పంచాయితీ సెక్రటరీ, వీఆర్వో, పంచాయతీ సచివాలయం అధికారులు పంచాయతీ సిబ్బంది ,కార్యక్రమంలోపాల్గొన్నారు.

## పుట్టగొడుగుల విత్తన తయారీపై శిక్షణ కార్యక్రమం ..!

ప్రజాభూమి,చంద్రగిరి:



శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల తిరుపతి ఆధ్వర్యంలో కళాశాల దత్తత గ్రామం అయిన దోర్నకంబాలలో అక్రిప్ ఆన్ మష్రూమ్, తిరుపతి కేంద్రం తరఫున రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని దోర్నకంబాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. అరుణశ్రీ మరియు సంధ్యా పుట్టగొడుగుల విత్తన తయారీపై మరియు పుట్టగొడుగుల ప్రాముఖ్యత, పుట్టగొడుగుల పెంపకం గురించి, సుదీర్ఘంగా వివరించారు. ఇందులో గ్రామస్తులు బాగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అడిగిన సమస్యలకి, సమాధానాలు, సూచనలను ఇచ్చారు.

## ప్రతి కుటుంబం ముఖ్యం మీ అభిప్రాయాలు మార్గదర్శనం

### జనాభానిర్వహణ విధానం గోడ ప్రతి ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జనాభా సమతుల్యత సాధించే దిశలో జూన్ 20 లోగా జనాభా నిర్వహణ విధానంపై ఆలోచనలు పంచుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పిలుపు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జనాభా నిర్వహణ విధానం పోస్టర్ స్థానిక కలక్టరేట్ లో విడుదల చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్రంలో జనాభా సమతుల్యత లక్ష్యంగా జనాభా నిర్వహణ విధానం (పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ)పై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు.

జనాభా నిర్వహణ విధాన రూపకల్పనలో జిల్లాలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు ముఖ్య ప్రణాళిక శాఖ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఇందు కోసం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తొమ్మిది ప్రశ్నలకు సంబంధించి ప్రజలు తమ విలువైన అభిప్రాయాలను ఈ నెల 20వ తేదీలోగా పంచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబ అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించే యోచనలో ఉన్నట్లు , అందులో భాగంగానే ప్రజల నుంచి విలువైన సూచనలు సలహాలు తో కూడిన అభిప్రాయ సేకరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. మారుతున్న ప్రజల అవసరాలు, ఆశయాలకు అనుగుణంగా ప్రత్యేక వ్యూహాలు, విధానాలు రూపొందించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు విలువైన సూచనలు సలహాలను తమ అభిప్రాయాల రూపంలో పంచుకొవాలని కలెక్టర్ ప్రశాంతి కోరడం జరిగింది. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో తూర్పు గోదావరి జిల్లా ప్రజలు తమ వంతుగా భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి – జేడి ఎల్. అప్పలకొండ , జెడ్పీ సీఈవో లక్ష్మణ రావు, డీపీఓ వి శాంతా మణి, డి ఈ వో కే వాసుదేవరావు, ఆర్డబ్ల్యూఎస్ఎస్సి బివిగిరి, జిల్లా భూగర్భ జల అధికారి వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ పరీక్షలు పకడ్బందీగా ఏర్పాట్లు :జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

ప్రజా భూమి,తిరుపతి



రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో రేపటినుండి జూన్ 6 నుండి జరగబోవు మెగా డీఎస్సీ పరీక్షలు పకడ్బందీగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి మరియు సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి రేపటినుండి జరగబోవు డిఎస్సీ పరీక్షల నిర్వహణపై దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన గౌరవ ముఖ్యమంత్రి మొట్టమొదటి ఫైలు డీఎస్సీ పై సంతకం చేసినారని, ఆ మేరకు డీఎస్సీ నిర్వహణ నోటిఫికేషన్ విడుదలకు మన గౌరవ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చర్యలు తీసుకుని నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో ఈ నెల జూన్ 6 నుండి డీఎస్సీ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయని, మన తిరుపతి జిల్లాలో 8 సెంటర్లలో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సుమారు ఏడు సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న డీఎస్సీ పరీక్ష అన్ని జాగ్రత్తలతో నిర్వహించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు అయిదు లక్షల పై చిలుకు అప్లికేషన్స్ వచ్చినాయని, పెద్దఎత్తున అభ్యర్థులుడిఎస్సీ పరీక్షలకు హాజరవుతున్న నేపథ్యంలో మన జిల్లాలో డీఎస్సీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అలసత్వం లోటుపాట్లు మాల్ ప్రాక్టీస్ లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని ఏదైనా లోపాలు జరిగితే తప్పకుండా కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ అధికారులని హెచ్చరించారు.

## ప్లాస్టిక్ రహిత తిరుపతి స్థాపనకు నడుం బిగిద్దాం: కమిషనర్ ఎన్.మౌర్య



ప్రజాభూమి,తిరుపతి

ప్లాస్టిక్ రహిత తిరుపతి స్థాపనకు ప్రతి ఒక్కరూ కలసి రావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైతు బజారులో ప్రజలకు గుడ్డ బ్యాగులను కమిషనర్ పంపిణీ చేసి, ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను వినియోగం వలన మానవ మనుగడకు ప్రమాదం




వాటిల్లుతుందని అన్నారు. ఇప్పటికే తిరుపతిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, 120 మైక్రాన్స్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. కూరగాయలు కొనేందుకు వచ్చే వారందరూ గుడ్డ, జూట్ బ్యాగులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ దూది కుమారి, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ సమన్వయంతో ప్రకృతి వ్యవసాయ విస్తరణ



ప్రజాభూమి ,రామచంద్రపురం

ఆంధ్ర ప్రదేశ్ రైతు సాధికార సంస్థ చేపట్టిన ప్రకృతి వ్యవసాయ సాగును వ్యవసాయ శాఖ మరియు ఉద్యానవన శాఖ సమన్వయంతో ప్రకృతి వ్యవసాయ సాగును విస్తరణ చేసే దిశగా జిల్లాలోని వ్యవసాయ శాఖ డివిజనల్ అధికారులు, జిల్లాఉద్యానవన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ అధికారులు మొత్తం 45 మంది సభ్యులతో మూడు రోజులు రీజనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ , తిరుపతిలో శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం ఆధ్వర్యంలో మోడల్ మండలం రామచంద్రపురం లోని సికేపల్లి పంచాయతీలోని చిట్టత్తూరు గ్రామంలో రైతు కపిలేశ్వరయ్య ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఒకటైన ఏటీఎం మోడల్ ను సందర్శించి మోడల్ వేసిన విధానం, వాడిన పద్ధతులు, ఖర్చు రాబడి అనే విషయాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. సదరు గ్రామం రైతు ఢిల్లీ పొలంలో వేసిన పిఎండిఎస్ విధానాలను పరిశీలించి, ఉష్ణోగ్రతలు, భూమిలో



తేమశాస్త్రం పరిశీలించారు. కాలేపల్లి గ్రామంలో రైతు రామకృష్ణారెడ్డి మామిడిలో ఏటీఎం మోడల్ వేసే విధానాన్ని పరిశీలించి విత్తనాలు నాటారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా ప్రతి గ్రామంలోనూ ప్రకృతి వ్యవసాయం సాగు చేసే విధంగా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ సమన్వయంతో ముందుకు వెళ్లే విధంగా ప్రణాళిక, శిక్షణ కార్యక్రమాలు రైతు సాధికార సంస్థ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖలను సమన్వయం చేసి పనిచేయడం వల్ల ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతు క్షేమం, భూసారవంతం, భూమి ఆరోగ్యం, వాతావరణంలో మార్పులు, మానవ మనుగడకు అన్నింటికీ ప్రకృతి వ్యవసాయం ఒకటే మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనంజయ రెడ్డి, రవిచంద్ర ప్రసాద్, పట్టాభిరెడ్డి, నీలమ్మ, విమల, గీతారాణి, మల్లికార్జున్, స్వామి కొండయ్య, రాధా, ఎంటిలు, యూనిట్ ఇన్చార్జులు, ఐ సి ఆర్ పి లు, రైతులు పాల్గొన్నారు.

## నిర్మాత దిల్ రాజును మర్యాదపూర్వకంగామాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ఎం.ఎన్.రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం

ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన దిల్ రాజును గురువారం పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో ఉన్న దిల్ రాజు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో డిఆర్ యుసి మెంబర్ ఎంఎన్ రెడ్డి, ఆర్ వి మూవీస్ అధినేత రామ్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు దిల్ రాజుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఆయనకు బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో ఫిల్మ్ రంగాభివృద్ధికి తన నేతృత్వంలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా పరిశ్రమలో ఉన్న సమస్యలు, ప్రత్యేకించి చిన్న సినిమాలు ఎదుర్కొంటున్న సవాళ్ళను ప్రస్తావించారు. చిన్న సినిమాలకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, “తెలంగాణలో చిత్ర



పరిశ్రమను మరింత బలోపేతం చేయాలి. చిన్న చిత్రాలకు మద్దతు ఇవ్వడం వల్ల నూతన దర్శకులు, నటులు వెలుగులోకి రావచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ముందడుగు వేయాలి,” అని అన్నారు.దిల్ రాజుతో సమావేశమైన వారంతా ఈ అ బి, (ప్రా య్ ా ల న ం వెల్లడిస్తూ,%ఖ% సినిమాల ప్రోత్సాహానికి, సాంకేతిక వనరుల అభివృద్ధికి ఆయన నాయకత్వంలో మంచి దిశగా మార్పులుజరగాలనిఆకాంక్షించారుఈ సందర్భంగా దిల్ రాజు కూడా వారికి ధన్యవాదాలు తెలిపారు. తాను ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తానని, రాష్ట్రంలో సినిమా రంగానికి మంచి భవిష్యత్తు తీసుకొచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు

## విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ ను తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్ అనురాధ..!





ప్రజా భూమి, చంద్రగిరి:

చంద్రగిరి మండలంలోని శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్ ను గురువారం డిప్యూటీ డైరెక్టర్ ఎస్. అనురాధ,సి ఎం ఓ సురేష్ తనిఖీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కే. భాస్కర్ బాబు ప్రతి ఐటమ్ (యూనిఫాం, బ్యాగ్స్, బెల్ట్, షూస్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్) వచ్చినటువంటి వాటిని ఉన్నత పాఠశాల అన్నింటికీ సరఫరా చేయడం జరిగినదని తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ ఐటెం వైస్ గా ప్రతి రూమ్ నందు చాలా చక్కగా అమర్చి ఉన్నారని, ప్రతిరూము యందు ఉండుస్టాక్ వివరాలు డిస్ప్లే యందు ఉంచబడి ఉండడం తో అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, మండల రిసోర్స్ పర్సన్ మరియు పార్ట్ టైం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## పీడ విరగడై ఏడాది..సుపరిపాలన మొదలై ఏడాది”

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గం నందు పలు ప్రాంతాల్లో “పీడ విరగడై సుపరిపాలన మొదలై సంవత్సరం” అయిన సందర్భంగా ఇంటి ముంగిలలో ముగ్గులు వేసి, దీపావళి పండుగ ప్రతిబింబించేలా టపాసులు కాల్చి సంతోషంగా నిర్వహించడం జరిగింది.లిలి ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, మార్కాపురం మార్కెట్ యార్డు డైరెక్టర్ పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, మార్కాపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూజ లక్ష్మి, జిల్లా లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ శైలజ, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, కంబం



వెంకట రమణ, బెల్లంకొండ రామకృష్ణ, సుబ్బిశెట్టి, తిరుపాలు, ప్రసాద్, శివ సింగ్, సునీల్, మహేష్, శ్రీను, రొడ్డా శ్రీను, యుద్ధం శ్రీను, దరిమడుగు రమేష్, మారబత్తిన స్వాములు, పసుపులేటి కోటేశ్వరరావు, బోడపాటి సుధాకర్, చీద సుమంత్, పాశం కొండయ్య, జనసేన వీర మహిళలు మాజీ ఎం.పి.పి వెలిశెట్టి విజయగౌరి, సూరే సువర్ణ, గుంటూ కళావతి, సోమరౌతు సావిత్రి, వాసవి ప్రియా, ఆకుపాటి తిరుపతమ్మ, మీనా కల్యాణి, లక్ష్మీ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677